నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
5 ఫిబ్రవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

## జగన్‌రెడ్డి దుష్టపాలనలో
# అంధకారంలోకి రాష్ట్రం

- టిడిపి - జనసేన కూటమి విజయాన్ని ఏ దుష్టశక్తి ఆపలేదు
- ఎన్ని రకాలుగా సిద్ధమైనా ఎదుర్కోనేందుకు మేము సిద్ధమే
- ఓటరు జాబితాను ప్రతి ఒక్కరూ సరి చూసుకోవాలి
- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం గాలి బలంగా వీస్తోందని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలనే ఆకాంక్ష అన్నివర్గాల్లో కనిపిస్తోందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజవర్గ పర్యటనలో భాగంగా మిన్నెకల్లులో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక నేతలతో మాట్లాడారు. గ్రామాలలోని నేతలు ఓటరు జాబితాను సరిచూసుకోవాలని, అధికార పార్టీ నేతలు బయట ప్రాంతాలకు చెందిన వారి ఓట్లను చేర్పులకు పాల్పడుతున్నారని, జగన్ రెడ్డికి వ్యవస్థలను దుర్వినియోగం చేయడం అలవాటుగా మారిందని ఓటమి భయంతో అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని దుయ్యబట్టారు. జరగబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకుని, మరోసారి ప్రజల నెత్తిన కూర్చోవాలని కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. 95% మేనిఫెస్టో అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఒక్క హామీ అయినా సంపూర్ణంగా అమలు చేశారా అని ప్రశ్నించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని, మరికొన్ని పథకాలతో తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో మరొక వారం రోజుల్లో రాబోతుందని అన్నారు. జగన్ రెడ్డి కొన్ని వందల కోట్ల రూపాయలతో ఎక్కడబడితే అక్కడ సిద్ధం పోస్టర్లు పెట్టడం జరిగిందని దీనికి నువ్వు సిద్ధమా అని ప్రశ్నిస్తున్నా అన్నారు. జగన్ రెడ్డి ఎన్ని రకాలుగా సిద్ధమైన

మిగతా 3లో



## 7న 'జయహో బీసీ' జయప్రదం చేయాలి

### బీసీల ద్రోహి జగన్, టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యం
### బీసీ నాయకులతో దామచర్ల జనార్ధన్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బీసీల ద్రోహి జగన్‌రెడ్డి, టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఈనెల 7వ తేదీన చేపట్టబోయే జయహో బీసీ కార్యక్రమాన్ని జయపద్రం చేయాలని పిలుపు నిచ్చారు. ఆదివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో బిసీ నాయకులతో దామచర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఈనెల 7న పెద్ద ఎత్తున టీడీపీ జయహెూ బీసీ సమావేశం నిర్వ హణ గురించి చర్చించారు. అనంతరం మాట్లాడుతూ వైసీపీ పార్టీ బీసీలను పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. ఒక్క బీసీల కులవృత్తలకు కూడా ఒక్క సహాయం చేసిన పాపాన పోలేదన్నారు. బీసీలల్లోని ఒక్క కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా పూర్తిగా మోసం చేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించే విదంగా జయహెూ బీసీ సభ నిర్వహించడం జరుగుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పొదిలి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బాలగాని వెంకటేశ్వర్లు, నిడమానూరి రమేష్, గ్యానం సుబ్బారావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

### ముందస్తుగా గుర్తిస్తేనే క్యాన్సర్ వ్యాధి నియంత్రణ
### ఐఎంఏ బృందం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ







ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా బి.ఎం.ఆర్ అర్జున్ ఇన్‌ఫ్రా సౌజన్యంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు మినీ స్టేడియం నుంచి కలెక్టరేట్ వరకు క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మినీ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు వివిధ డయాగ్నస్టిక్ సెంటర్లు రాయితీపై అందిస్తున్న కూపన్లు విడుదల చేశారు. క్యాన్సర్‌పై జిల్లాలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు తెలిపారు. మనం తీసుకునే ఆహారం వాతావరణంలో మార్పులతో పాటు జీవన విధానంలో వచ్చే మార్పులతో క్యాన్సర్ వస్తుందన్నారు. వ్యాధి తోకకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సహాయం పొందితే వ్యాధి నుంచి బయట పడవచ్చని అవగాహన లేకపోవడం వల్ల ఎక్కువ శాతం మరణాల దిశగా చేరుకోవాల్సి వస్తుందని తెలిపారు. 2020 లెక్కల ప్రకారం

మిగతా 3లో



12 లో...

## జనసేన సత్తాను చూపుదాం: షేక్ రియాజ్

# ఎమ్మెల్యే ఏలూరి గెలుపును ఆపడం అసాధ్యం

- జగన్‌రెడ్డి కుట్రలో భాగంగానే అక్రమ కేసులు
- ఏలూరిని దెబ్బతీసి పార్టీని విచ్ఛిన్నం చేయాలనే కుట్ర
- మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి
- వచ్చే ఎన్నికల్లో వైసీపీ మట్టి కరవడం ఖాయం
- బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి



పర్చూరు, మేజర్‌న్యూస్: జగన్ ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే ఏలూరి గెలుపును ఆపడం సాధ్యం కాదని, సీఎం జగన్ వచ్చి నిలబడిన ఏలూరిదే విజయమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన

మిగతా 3లో

## సీఎం సహాయ నిధి బాధితులకు అండ



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. ఆదివారం తన స్వగృహంలోని కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అంద´జేశారు. చెరుకుపల్లి మండలం ఆరుంబాక గ్రామపం చాయతీ యేమినేని వారిపాలెంకు చెందిన దాసరి శ్రీనివాసరావు అనారోగ్యరీత్యా కాలు శస్త్ర చికిత్స నిమిత్తం రూ 2.5 లక్షల చెక్కును, రేపల్లె మండలం లంకెవాని దిబ్బ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ యాకోబు రాజేష్ కు కరెంటు షాక్ వలన గాయపడిన చేతి శస్త్ర చికిత్స కోసం రూ.2.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కి అం డగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల జనసేనలో భారీ చేరికలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారా యణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి బాపట్ల మండలం పుండ్ల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన చింతపల్లి చిరంజీవి వారి అనుచరులను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గస్థాయిలో అనునిత్యం పోరాడుతూనే ఉంటామని తెలియజే శారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో నుండి మరింత మందిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు మాడసాని బాలాజీ, ఆరమల్ల సుజిత్, గోగన ఆదిశేషు, కాటూరి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 100 మందికి ఉచిత బీపీ షుగర్ వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరస య్య చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం ఆదివారం జరిగింది. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు గారు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. శిబిరం కు వచ్చి నవారందరికి అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.బీపీ షుగర్ ఉన్న వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, పెను మెత్స బాపిరాజు ,ఏ. వెంకటేశ్వర్లు ,సనకా శ్రీనివాసరావు,పానుగంటి సురేష్ బాబు, తునుగుంట్ల లలిత బాబు, జిడుగు వెంకటేశ్వర్లు, బాలకొటేశ్వ రరావు,తునుగుంట్ల సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి ,దుర్గారావు, బాజి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పనితీరుకు ఈ ప్రభుత్వ పనితీరుకు వ్యత్యాసం గమనించండి





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ గత పాలకుల పనితీరు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనితీరుకు నిత్యసం గమనించాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సీత రామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వై ఎస్ ఆర్ ఆసరా నాలుగవ విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం రాష్ట్రంలో సంక్షేమ అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వారు చెప్పే సొల్లు కబుర్లు వెల్లడానికి మాత్రమే మహిళలను సభలకు తీసుకెళ్లే వారిని ప్రస్తుతం అలాంటిదేమీ లేకుండా ప్రతి మహిళకు లబ్ధి చేకూరుస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో తమ కుటుంబాలను ఆర్థికంగా ఏ విధంగా నిలదొక్కుకోవాలో సూచనలు అందించడానికి సమావేశం ఏర్పాటు చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి మహిళ గమనించాలని కోరారు. గత ప్రభుత్వంలో వారు అందించిన పథకాలు ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకే గాని అర్హత ఉన్న ఎవరికీ అందించేవారు కాదని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి కులమత పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఆసరా పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా ఆర్థిక సహకారం అందించటమే లక్ష్యం అన్నారు. మండలంలో వై.యస్.ఆర్. ఆసరా పథకం నాలుగవ విడత కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా అర్హులైన 1309 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.10.83 కోట్ల చెక్కును అందజేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి ని చెయ్యాలని మహిళలకు పిలుపు నిచ్చారు. నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ ఇంతటి చక్కటి సంక్షేమ పరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా చేయడం కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు విస్తృతంగా పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడంలో ముందుండారని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి, ఈవోపీఆర్డి కేఎస్ మల్లికార్జునరావు, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల, మేడికొండ సుధాకర్ చంద్రహాసన రావు, మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, నియోజకవర్గ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు గరికిపాటి భానుకోటి, కోఆప్షన సభ్యులు ఫరీద్, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ కృష్ణ, ఏరియా కోఆర్డినేటర్ పి రమాదేవి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పి. త్యాగరాజు, మండల సమాఖ్య సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మోపిదేవి సహకారంతో సీసీ రహదారుల నిర్మాణం



రేపల్లె, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహకారంతో విశ్వేశ్వరం పంచాయతీలో నూతన సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని గ్రామ సర్పంచ్ కర్రి శివమల్లేశ్వరరావు తెలిపారు ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రహదారుల నిర్మాణాన్ని సర్పంచి దగ్గరుండి పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భాగంగా రహదారుల నిమిత్తం ఎంపీ మోపిదేవి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేశారని ఆ నిధులను ఎస్సీ కాలనీలో రహదారి నిర్మాణానికి కేటాయించామని తెలిపారు అదేవిధంగా రాజ్యసభ నిధుల నుంచి ఎంపీ మోపిదేవి 10 లక్షల రూపాయల గ్రాంట్లు మంజూరు చేశారని వాటితో బీసీ కాలనీలో రహదారులను ఏర్పాటు చేస్తున్నామన్నారు గ్రామంలో రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని మంచినీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నామని తెలిపారు గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ పంచాయతీలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న వాటి పరిష్కారంలో ముందుంటున్నామని అంతేకాకుండా ఇటీవల కాలంలో పంచాయతీలో అనారోగ్యానికి గురై గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి కూడా భరోసానిస్తూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అక్కడి వైద్య బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వారిని ఆదేశిస్తూ ఇటు బాధితులకు సహాయం అందిస్తున్నారని సర్పంచ్ తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ముందున్నామని సర్పంచ్ తెలిపారు. ఇంతటి అభివృద్ధికి పాటుపడుతున్న వైయస్సార్ పార్టీ అభ్యర్థి విజయానికి పంచాయతీలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని వైఎస్ఆర్ పార్టీని గెలిపించుకొని మరింత సంక్షేమ పథకాలను పొందాలని సర్పంచ్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను ఆశిస్తున్న పఠాన్ రాజేష్



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ నుండి మొట్టమొదటి ఎమ్మెల్యేగా జెడి శీలం కు దరఖాస్తు అందించిన పఠాన్ రాజేష్. శనివారం బాపట్ల కాపు కళ్యాణ్ మండపం నందు బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజి బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రివర్యులు జె. డి శీలం విచ్చేసి పార్టీ కార్యచరణ పై నాయకులకు పలు సూచనలు అందించారు. ఈ నేపథ్యంలోనే బాపట్ల నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ను తనకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్ బాపట్ల నుండి మొట్టమొదటిగా జెడి శిలం కు తన దరఖాస్తులు అందించారు. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఇప్పటివరకు పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశాం రాబోయే రోజుల్లో కూడా పార్టీ బలోపేతానికి బాపట్ల నియోజకవర్గం నుండి మరింత కృషి చేస్తామని పఠాన్ రాజేష్ జెడి శీలం కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పఠాన్ రాజేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనునిత్యం మైనారిటీలకు వెన్నుదన్నుగా తానంటున్నానని తెలిపారు. కులమత బేధాలు లేకుండా బాపట్ల నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని తనకు కలిగించాలని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో ప్రజా రంజకమైన పార్టీ అని ప్రజలందరికీ నమ్మకం ఉంది నన్ను మరింత ప్రోత్సహిస్తే ప్రజా రంజకమైన పాలన సాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

## యనాధుల సమస్యలు పరిష్కరించాలి



కర్లపాలెం,మేజర్‌న్యూస్.యనాధుల సమస్యలు పరిష్కరించాలని యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి అన్నారు. కర్లపాలెంలోని రాష్ట్ర అధికార ప్రతినిధి యాకసిరి నరసింహారావును కలిశారు. యనాధుల ప్రగతి ,విద్యా ,ఉపాధి అవకాశాలపై చర్చించి ఒక బహిరంగ సమావేశం నిర్వహించేందుకు వేదికను నిర్ణయించాలని చర్చించారు. ఈ సందర్భంగా ఏకసిరి నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు యనాధుల సమస్యలను పట్టించుకోకపోవడంతో వారి జీవితాలు మగ్గిపోతున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం మా జీవితాలను బాగు చేసిన దాఖలాలు లేవన్నారు.ప్రతిసారి కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యే ముందు మా ప్రభుత్వం అది చేసిద్ది ,ఇది చేస్తుంది అని మాటలే కానీ యనాధుల ప్రగతి ,భవిషత్ గురించి చేయాలన్నారు. రాష్ట్రంలో 10 లక్షలు ఉన్న యనాదుల ఓట్లు ఈ పార్టీలకు అవసరం లేదా అనే నినాదంతో ముందుకు వెళ్తామని నరసింహారావు ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్లూరి లక్ష్మీ ,ట్రెజరర్ ,చలంచర్ల ప్రసాద్ ,ఈగ శ్రీనివాసరావు, గోసాని రాంబాబు, గోసాని అరుణ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 7న బాపట్లలో షర్మిల రోడ్‌షో జయప్రదం చేయాలి



నగరం, మేజర్‌న్యూస్: ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బాపట్లలో నిర్వహించే రోడ్‌షో, బహిరంగ సభకు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల వస్తున్నందున రేపల్లె నియోజకవర్గ పరిధిలోని అందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎంపీ జెడి శీలం విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి శివారు చల్లమ్మ అగ్రహారం తోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ నాయకులందరితో కలసి రోడ్‌షోకి రావాల్సిందిగా జనసమీకరణ చేస్తున్నామని, ఈ నేపద్యంలో రేపల్లె నియోజకవర్గ పరిధిలోని రేపల్లె పట్టణం, రేపల్లె రూరల్, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి మండలాల ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని శీలం కోరారు. కార్యక్రమంలో రేపల్లె నియోజక వర్గ ఇన్‌చార్జి కేసన రామకోటేశ్వరరావు, మండల నాయకులు తుళ్ళూరి నారాయణరావు, కొక్కిలిగడ్డ చక్రపాణి, జి. రమేష్, బి. నారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి గెలుపును ఆపడం అసాధ్యం



**మొదటి పేజీ తరువాయి** మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై, టిడిపి నాయకులపై అక్రమకేసులు, అరెస్టులను ఖండించారు. కొద్ది రోజుల క్రితం కర్రలు, కారం ప్యాకెట్లతో వైసిపి గూండాలు మైనింగ్ అధికారులతో కలిసి మార్టూరు గ్రానైట్ పరిశ్రమలలో తనిఖీలకు వచ్చారని దానిని అడ్డుకొని ప్రశ్నించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు టిడిపి నాయకులు, ఫ్యాక్టరీ యజమానులపై అక్రమ కేసులూ బనాయించి, అరెస్ట్ చేయటం వైసిపి ప్రభుత్వం అక్రమాలకు నిదర్శనం అన్నారు. వైసిపి గూండాలను వదిలేసి పిర్యాదు చేయటానికి వచ్చిన టిడిపి నాయకులపై కేసులు పెట్టడం అన్యాయం అన్నారు.అక్రమ కేసులతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ప్రతిష్టను తగ్గించలేరని, ఆయనపై అవినీతి ఆరోపణలు చేయటం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనన్నారు. బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టనాటి నుంచి పార్టీ కార్యక్రమాలు ఉదృతం చేసి ప్రభుత్వ తీరునుఎండగడుతున్నారన్నారు. ఉమ్మడి ప్రకాశం గుంటూరు జిల్లాలలో నాయకులను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ఏలూరిని దెబ్బతీసి పార్టీని విచ్చిన్నం చేయాలని జగన్ కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు యువనేత లోకేష్ కు సన్నిహితంగా ఉంటూ పార్టీలో కీలక భూమిక పోషిస్తున్న ఏలూరిపై వైసీపీ ప్రభుత్వ పెద్దలు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కుట్రలో భాగంగానే ఆయన స్థాపించిన కంపెనీలపై దాడులు ప్రశ్నించిన అధికారులను రౌడీలను వదిలేసి ఆయనపై ఆయన అనుచరులపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నేతల కనుసన్నల్లోనే అవినీతి రాజ్యమేలుతుందన్నారు. పర్చూరు నియోజక వర్గంలో వైసిపి ముఖ్య నేత, ఆ పార్టీ నాయకులు ఎప్పుడూ లేని విధంగా సహజ వనరుల దోపిడీ ఇసుకను, మట్టిని, గ్రానైట్ రంగంలో దందాతో కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారు. ఏలూరిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కొన లేకనే , జగన్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పర్చూరుఅభివృద్ధి ప్రదాత ఏలూరి సాంబశివరావు గెలుపు నీ ఆపడం అసాధ్యమని, సీఎం జగన్ వచ్చి ఎమ్మెల్యే ఏలూరి పై పోటీ చేసినా ఓటమి ఖాయమన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించటం ఖాయమని ప్రజలు స్పష్టం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది తెలుగుదేశం జనసేన ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్టీ సెల్ మీడియా కోఆర్డినేటర్ ఇండ్ల శ్రీనివాసరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలపర్తి శ్రీను, పొన్నరుసు వెంకటేశ్వర్లు, నాయకులు లింగేశ్వరరావు, చెంచమ్మ, పేరం శోభన్, పెరం శ్రీను, పొట్లూరి శ్రీను, కోటి, బాబు, నాగేశ్వరమ్మ, పోతురాజు, పూనూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ కుటుంబ పోషణకు బిసీ సంక్షేమ సంఘం చేయూత

### నిత్యావసరాలను అందజేసిన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు క్రింద పడి గాయపడిన కార్పెంటర్ శ్రీనివాస్‌కు బిసీ సంక్షేమ సంఘం చేయూతనను అందించింది. కుటుంబ పోషణకు నిత్యవస సరుకులును అందజేసింది. ఆదివారం నగరంలోని నేతాజీకాలనీలో ఉన్న బాధితుని నివాసానికి వెళ్లి ప్రకాశం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బలగాని ఆంజనేయులు చేతుల మీదగా నిత్యవసర సరుకులను అందజేశారు. ప్రకాశం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బలగాని ఆంజనేయులుతో పాటు జిల్లా బిసి మహిళా అధ్యక్షురాలు కెవి శేషమ్మ, ఒంగోలు నగర గౌరవాధ్యక్షులు పందిటి శ్రీనివాస్, ఒంగోలు నగర ప్రధానకార్యదర్శి పోతులూరి శివబ్రహ్మాచార్యులు, సంయుక్త కార్యదర్శి వంకేశ్వరం, గోవింద్, ఎస్‌కె సుభాని, ఎన్. మనుబ్రహ్మాచారి, ఎన్. వెంకటేష్, తదితర బిసి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి దుష్టపాలనలో అంధకారంలోకి రాష్ట్రం

**మొదటి పేజీ తరువాయి** ఎదుర్కొనేందుకు మేము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. నువ్వు ఓట్ల అడిగే ముందు గత ఎన్నికల్లో సిపిఎస్ రద్దు ఓట్లు అడుగుతాను, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తా, ప్రత్యేక హెూదా తీసుకొచ్చి ఓట్లు అడుగుతానని ఉత్తమకుమార ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతాడని ధ్వజమెత్తారు. ఓట్లు అడిగే ముందు బిసిలు, దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులపై సమాధానం చెప్పి,ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నేలను రాసి ఓట్లు అడగాలని అన్నారు. జగన్‌రెడ్డి దుష్టపాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందని, రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి తన అనుయాయులకు రాసిచ్చాడని ఆరోపించారు. జగన్‌రెడ్డి కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తల్లిని, చెల్లిని తరిమేసింది ఎవరో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి - జనసేన కూటమి విజయాన్ని ఏ దుష్ట శక్తి ఆపలేదని హెచ్చరించారు. ప్రజాభిమానం మెండుగా ఉన్న టిడిపి - జనసేన కూటమి వచ్చే ఎన్నికల్లో 160 స్థానాలకు తగ్గకుండా విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టంచేశారు.

# క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి





**మొదటి పేజీ తరువాయి** క్యాన్సర్ సోకిన వారిలో అవగాహన లేకపోవడం వలన మృత్యు వాత పడుతున్నారన్నారు. 2040 కల్లా వ్యాధి గ్రస్తుల సంఖ్య 60 శాతం పెరిగే అవకాశం ఉందని గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తతతో వైద్యులు సహాయం తో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రిమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ తిరుమలరావు, అర్జున్, ఇన్ ఫ్రా అధిపతులు బొమ్మిశెట్టి శంకర్రావు, బొమ్మిశెట్టి అర్జున్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ జాలాది మణి బాబు, డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి, కోటిరెడ్డి, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ నాగయ్య నాయుడు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ దీప, డాక్టర్ మాధవి, డాక్టర్ అను శ్రీ, డాక్టర్ రఘునందన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రంగనాథ్, దంత వైద్యులు మెడికోస్ నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంగోలులో బిజేపి జెండా రెప రెప రెప

### ప్రధాన కూడళ్లల్లో పది జెండాను ఆవిష్కరించిన యోగయ్య యాదవ్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలులో బిజేపి జెండా రెప రెప రెపలాడుతోంది. ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ఆదేశాలతో ఒంగోలులోని ప్రధాన కూడళ్లల్లో సుమారు 10పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా నగరంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. శాశ్వతంగా ఉండేలా ఏర్పాటు చేసిన పార్టీ జెండాలఆవిష్కరణ అనంతరం యోగయ్య యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఒంగోలు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలలో బిజెపి విజయ దుందుభి మోగిస్తోందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు మోడీ నాయకత్వానికి మద్దతుగా నిలబడటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రెండు ప్రాంతీయ పార్టీల మీద ప్రజలు విసిగిపోయారన్నారు. మోడీతోనే దేశం అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని నమ్మి ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారు. రానున్న ఎన్నికల్లో బిజేపి సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, శివాజీ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, తోగంటి శ్రీనివాసరావు, రాయపాటి అజయ్, పువ్వాడ దామోదర్, మూడవ మండల అధ్యక్షులు గుజ్జుం రంగనాథ్, సీతారామయ్య, కాటా రాధాకృష్ణ మూర్తి, కొఠారి సుధాకర యాదవ్, దనిశెట్టి నాగేశ్వరరావు రాము, ఉమ్మిడి శెట్టి నాగేశ్వరరావు, పేట్లూరి ప్రసాదరావు, పి. మధు యాదవ, మిరియం శ్రీనివాసరావు యాదవ్, గుర్రం సత్యనారాయణ, బి. ఆంజనేయులు, పి. తిరుమల రవికుమార్, పూని విష్ణు యాదవ్, పాడమేకల చిరంజీవి యాదవ్, కె. శ్రీనివాసరావు యాదవ్, నాగేశ్వరరావు యాదవ్, నాగేశ్వరరావు, రాజు యాదవ్. వాసు యాదవ్, బి. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కులాంతర వివాహ దళిత 'తులసి' చావుకు కారణమైన భర్తను అరెస్టు చేయాలి

### - దళిత నాయకులు డిమాండ్ -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కులాంతర వివాహం చేసుకున్న దళిత యువతి లింగ తోటి తులసి చావుకు కారణమైన రౌడీ మొగుడు కేసిన సాయి పై ఐపిసీ 306 ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, దారా అంజయ్యలు ఆదివారం డిమాండ్ చేశారు. ఒంగోలు నెహ్రూ కాలనీ లోని లింగతోటి తులసి ఎస్సీ కులానికి చెందిన యువతని ఒంగోలులోని కొప్పోలు రోడ్డు ఇందిరా కాలనీకి చెందిన కేసన సాయి ప్రేమిస్తున్నానని వెంటబడి వేధించాడు. తులసిని వారి కుటుంబ సభ్యులను బెదిరించి తులసిని గత సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన బలవంతంగా పెండ్లి చేసుకున్నాడన్నారు. అప్పటినుండి పని బాట లేకుండా జులైగా తిరుగుతూ ప్రశ్నించిన తులసిని వారి తల్లిదండ్రులని బెదిరించేవాడు అన్నారు. ఈ క్రమంలో తులసి పై అనుమానంతో వేధించి, హింసించడంతో అదేమని అడిగిన బంధువులను చంపుతామని కేసినేనీ సాయి బెదిరించాడు అన్నారు. ఈ క్రమంలో కేశినేని సాయిపై ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ నమోదయిందన్నారు. అయినా సాయి ప్రవర్తనలో మార్పు రాక విచ్చలవిడిగా పొలిటికల్ సపోర్టుతో పెట్రేగిపోయాడన్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న సాయి ఇంటికి వచ్చి తులసిని సావబాదాడు అడ్డువచ్చిన తల్లిదండ్రులను బంధువులపైన కూడా హత్యప్రయత్నం చేశాడు. ఈ ఘటనతో నిద్రపోయిన తులసి ఓసి కులానికి చెందిన రౌడీ మొగుడు కేసన సాయి శాష్టలతో భయపడిపోయి అవమానంతో ఎలుకల మందు పేస్ట్ తాగింది. ఒంగోలు రిమ్స్ హాస్పటల్లో శనివారం మరణించింది. అన్నారు. ఈ మేరకు తులసి ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో ప్రభుత్వ డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించారు. ఒంగోలు నూతన డి.ఎస్.పి కిషోర్ బాబు మరియు ఒంగోలు తాలూకా సిఐ భక్తవత్సల రెడ్డి సుమతి బంధువులను రిమ్స్ హాస్పటల్ వద్ద విచారించారు. ఎస్సీ కులానికి చెందిన లింగతోటి తులసి వేధించి అవమానించి ఆత్మహత్యకు ప్రేరేపించిన ఇతర కులానికి చెందిన శాడిస్ట్ మొగుడు చేసిన సాయి రాఘవేంద్రపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, దారా అంజయ్య, కేరళ దిలీప్ జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు.

## వివాహం చేసుకోవాలని బాలికపై తల్లి వేధింపులు

### తల్లిదండ్రులకు పోలీసులు

### కౌన్సిలింగ్, బాలిక హోంకు తరలింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కనిగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ చెందిన 14 ఏళ్ల బాలికను 9వ తరగతి చదువుతున్న బాలికకు గత కొన్ని నెలల నుండి బాలిక తల్లి అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఒక బాలుడితో వివాహం చేయాలి భావించింది. ఈ క్రమంలో ఆ వివాహానికి ఒప్పుకోవాలని ప్రతిరోజు బాలికను బలవంత పెట్టడం, కొట్టడం, తిట్టడం చేస్తుంది. బాలిక ఈ బాధ భరించలేక బాల్య వివాహం చేసుకోవడం ఇష్టంలేక తన వేదనను కనిగిరి పట్టణానికి చెందిన స్నేహస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి. సుధీర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లింది. వెంటనే స్పందించిన డి. సుధీర్ బాబు ఈ విషయాన్ని ఒంగోలు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించిన బివి సాగర్ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి దృష్టికి కనిగిరి డిఎస్పి రామరాజు తీసుకుని వెళ్ళగా ఆమె వెంటనే స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. జిల్లా మహిళా శిక్షణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ దృష్టికి తీసుకుని వాళ్ళినారు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విషయాన్ని కనిగిరి సిడిపిఓ బి, సరోజిని ఎంవిఎస్ పార్వతిలకు సమాచారం అందించిగా వారు వెంటనే బాలిక నివాస ప్రాంతానికి వెళ్లి బాలికని తమ సంరక్షణలోకి తీసుకున్నారు. బాలిక తల్లిదండ్రులను స్థానిక పోలీస్ స్టేషన్ పిలిపించి బాల్యోహం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలుగు నష్టాలపై వారికి అవగాహన కలిగించి బాలిక తల్లి దగ్గర నివాసం ఉంటాది సుఖంగా లేని కారణంగా జిల్లా బాల సంక్షేమ కమిటీ వారి ఆదేశాల మేరకు బాలికను ఒంగోలు రామ్ నగర్‌లోని బాలసదన్‌లో చేర్పించారు.

బాలికను 9వ తరగతి పరీక్షలు హాజరై పరీక్షలు రాసే విధంగా తన విద్య కొనసాగించే విషయంలో అన్ని విషయాల సహాయ సహకారాలు అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌యు సుబ్బారావుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల్ హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి, జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు.

## అద్వానీకి భారతరత్న ప్రకటించటం హర్షణీయం



నగరం, మేజర్‌న్యూస్: రాజకీయ కురువృద్ధుడు, బీజేపీ వ్యవస్థాపక నాయకుడు, మాజీ ఉపప్రధాని లాల్‌కృష్ణ అద్వానీకి భారత అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" కేంద్ర ప్రభుత్వం ప్రకటించటంపట్ల భారతీయ జనతా పార్టీ రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యారావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అద్వాని పార్టీకి చేసిన సేవలు గుర్తించి ఈ పురస్కారం ఇవ్వటం జాతికే గర్వకారణమన్నారు.

## ప్రతి ఒక్కరు ధర్మానికి కట్టుబడి ఉండాలి



కర్లపాలెం,మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు ధర్మానికి కట్టుబడి ఉండాలని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర్ రావు అన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ నందిపాటి శివ నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం ధర్మనిధి సభ్యులుగా చేరాలని తెలియజేశారు .ఈ నెలలో 6, 20 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తనలు మాఘ పౌర్ణమి 24వ తేదీ దేవాలయాలలో సామూహిక హారతులు పదవ తేదీ సత్సంగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ధర్మనిధి కరపత్రాలు మరియు 2024 దైనందిని డైరీలు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల లలిత బాబు ఊటుకూరి శ్రీనివాసరావు తిమ్మరాజు వెంకట సుబ్బారావు పి వెంకటేశ్వర రెడ్డి అచ్యుత భద్రయ్య పెనుమత్స బాపిరాజు సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బేతపూడి లో తెదేపా మీ మాట నా బాట



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగు దేశం మీ మాట నా బాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం భేతపూడి గ్రామం లో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి,జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం, చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

## అధికారులు బాధ్యత కలిగి పని చేయాలి

**- ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి**




తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అధికారులు బాధ్యతగా పని చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, ఎంపిడిఓ కేవై కీర్తి, కోఆప్షన్ కరీముల్లా, సొసైటీ అధ్యక్షులు యాడిక యలమందా రెడ్డి, సర్పంచ్‌లు, మారం ఇంద్ర సేనారెడ్డీ, మందా శాంసన్ వలి, మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు పెద్ద పీట

- **రూ.35 కోట్ల డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసిన సీఎం జగన్**
- **సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున**

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు తమ పాలనలో పెద్ద పీట వేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. సంతనూతలపాడు లోని హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మండల సిపిఎం సుధాకర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన



హామీలను 99 శాతం మేరకు నెరవేర్చారని అన్నారు. చంద్రబాబు తన పాలనలో ప్రభుత్వ సంపదను దోసుకున్నారని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుపరచకుండా తుంగలో తొక్కారన్నారు. సంతనూతలపాడు మండలంలో నేటి వరకు నాలుగు విడతలుగా ముఖ్యమంత్రి 1013 గ్రూపులకు రూ38 కోట్ల మేరకు రుణమాఫీ చేశారన్నారు. రాష్ట్రంలో అమ్మఒడి తదితర ఎన్నో సంక్షేమ పథకాలను నేరుగా మహిళల అకౌంటుల నందు సీఎం బటన్ నొక్కి జమ చేశారని తెలిపారు. ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఎంతో అవసరం అని మరల జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకునేందుకు మహిళలందరూ నడుంబికంచాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మంత్రి నాగార్జున ఎంపీపీ బి విజయ జడ్పిటిసి రమణమ్మ,డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దుంపా.చెంచిరెడ్డి, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, చీమకుర్తి జెడ్పిటిసి వేమా. శ్రీనివాసరావు, సంతనూతలపాడు సిండికేట్ సొసైటీ చైర్మన్ దుంపా. ఎల్లముందారెడ్డి , వైసీపీ నాయకులు గోపాల్ రెడ్డి, అబ్బూరి శంకరరావు, వెలుగు సిబ్బంది, సర్పంచులు దర్శ.నాగమణి, జాగర్లమూడి గౌతమి, ఎంపీటీసీలు నల్లూరి రాధా, తన్నీరు రాగమ్మ, సులోచన, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ ను సన్మానించిన పట్వా

బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తాయిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పీ.వి.ఎస్ నాగరాజుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఫొటోగ్రాఫిక్ మరియు అలైడ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ (పట్వా) కార్యవర్గ కమిటి నాగరాజును ముత్తాయపాలెం లోని పవన్ డిజిటల్ స్టూడియో లో సన్మానించి అభినందించారు. పట్వా అధ్యక్షుడు సంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ రంగంలో నాగరాజుకి గౌరవ డాక్టరేట్ రావటం మాకు చాలా సంతోషంగా ఉంది నాగరా జుకి ఇప్పటివరకు జాతీయ స్తాయిలో గాని అంతర్జాతీయ స్తాయిలో గాని దాదాపు 181 అవార్డ్స్ రావటం దానితోపాటు సేవకర్యక్రమాలు చేయటం వలన గుర్తించి ఈ అవార్డు ఇవ్వటం ఉమ్మడి గుంటూరు జిల్లాకే గర్వకారణమని అన్నారు.పట్వా



ప్రదాన కార్యదర్శి డి శంకరరావు మాట్లాడు తూ నాగరాజు పట్వా మెంబరుగా ఉన్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది ఇంకా ముందు ముందు మరెన్ని అవార్డ్స్ రావాలని ఉమ్మడి గుంటూరు జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమములో పట్వా ఉపాధ్యక్షుడు ఎ.యమ్ షరీఫ్,సహాయ కార్యదర్శి కె దుర్గాప్రసాద్, కోశాదికారి టి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల టౌన్ హాల్ నందు వేగేశన ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో గుంటూరు రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి ఉచిత మెగా వైద్య శిబిరాలు దోహద పడతాయాని అన్నారు.ఈ శిబిరం నందు గుండె వైద్య నిపుణులు ఎల్.రామారావు,నరములు, వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్,స్త్రీల మరియు ప్రసూతి (గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్ రావు,బిపి, షుగర్, జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ సుభ, గ్యాస్,లివర్ సమస్యల వైద్యనిపుణులు డాక్టర్ లోకేష్, వైరస్ వ్యాధులకు సంబందించిన వైద్యనిపుణులు డాక్టర్ నీరేన్ పాల్గొని ఉచిత



వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు దాదాపు గా 2285 మందికి పైగా రోగులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారన్నారు.ఈ శిబిరం నందు ఈసీజీ, షుగర్ టెస్ట్, పి యఫ్ టీ పరీక్షలు ఉచితంగా చేసారన్నారు.

# జనసేన పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: టిడిపి, జనసేన పార్టీ అధికారమే లక్ష్యంగా నేతలు కార్యకర్తలు పనిచేయాలని ఒంగోలు జిల్లా అధ్యక్షులు జనసేన పార్టీ సమన్వయకర్త షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ అన్నారు. ఆదివారం జనసేన పార్టీ మార్టూరు మండల అధ్యక్షులు మందపాటి కిషోర్ నేతృత్వంలో మండల కేంద్రమైన మార్టూరులో పాత బస్టాండ్ ప్రక్కన జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి బాబు పాల్గొని పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నేతలు కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు 2024లో టిడిపి జనసేన అధికారుల లక్ష్యమే కార్యకర్తలు



నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యతిరేక ఓటు చీలకుండా వైకాపా అధికార పీఠం నుండి కిందకు దించేందుకే టిడిపి జనసేన పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. కాబట్టి సమన్వయంతో పనిచేసి వైసీపీ పతనాన్ని శాసించాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సరళి పరిశీలించిన ఆర్.డి.వో రవీంద్ర



మార్టూరు, మేజర్‌న్యూస్: పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సరళి బాపట్ల ఆర్.డి.వో రవీంద్ర తనిఖీలు చేసి పరిశీలించారు. వారితో పాటు మా ర్టూరు ఎంపీడీవో నితిన్, మార్టూరు గ్రామపంచాయతీ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ రవీంద్ర డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేసి త్వరితగతిన రిజిస్ట్రేషన్లు పూర్తిఅయ్యేవి ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ నెల తొమ్మిదో తారీఖు లోపు జగనన్న కాలనీల లబ్ధిదారులు తమ ఇళ్ల పట్టాలను వారి సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో బాపట్ల వక్ఫు బోర్డు సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి, పంచాయితీ కార్యదర్శులు తన్నీరు శ్రీనివాసరావు,షేక్ మీరావలి, జూనియర్ సహాయకులు పి.హర్ష వర్ధన్, డిప్యూటీ తహశీల్దార్ శివ శ్రీను, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో నూతన తహసీల్దార్‌లు

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ఐదు మండలాలకు తహసీల్దార్‌లను నియమిస్తూ కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. దర్శి తహసీల్దార్‌గా బి.పద్మావతి, దొనకొండకు సుజాత, ముండ్లమూరుకు మధు బాబు, కురిచేడుకు సుధాకర్, తాళ్లూరుకు షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను తహసీల్దార్ లుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బదిలీలు చేశారు. సోమవారం నూతన తహసీల్దార్‌లు ఉద్యోగ బాధ్యతలు చేపట్టానున్నారు.

## 6న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణములు పంపిణీ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మార్కాపురంలో ఈ నెల 6వ తేదీన దివ్యాంగులు, వయో వృద్ధులుకు ఆలింకొ సంస్థ హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్, సహాయ సంచాలకులు జి.అర్చన తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో మార్కాపురం మార్కెట్ యార్డు అవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎఎల్‌యంసిఓ సారధ్యంలో 2020 జనవరిలో మార్కాపురం, యర్రగొండపాలెంలలో ఉపకరణముల మంజూరుకు గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలలో అర్హులను ఎంపిక చేసియున్నారు. వీరందరికీ అప్పటిలో నమోదు చేసిన వీల్‌చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిల్స్, సంక కర్రలు, అందుల చేతి కర్రలు, శ్రవణ యంత్రములు తదితర ఉపకరణముల ఉచితంగా అండచేయనున్నట్లు ఆమె చెప్పారు.అప్పటిలో ఈ శిబిరమునకు హజరై రశీదు పొందిన దివ్యాంగులు, వయో వృద్ధులు అందరూ సదరు రశీదుతో పాటు సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఆదాయ సర్టిఫికెట్, యూడి ఐడి కార్డు, మూడు ఫోటోలు తీసుకొని ఉదయం 9 గంటలకు మార్కెట్ యార్డు కార్యాలయంకు హాజరు కావలసిందిగా జి.అర్చన తెలిపారు.

## ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2024



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల పట్టణం టిటిడి కళ్యాణ మండపంలో ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. వై ఎన్ ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఎర్ర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 20 జిల్లాలకు సంబంధించిన 300 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఇండియన్ కరాటే టీం చీఫ్ కోచ్ కీర్తన్ కొండ్రు, కె ఎం ఎల్ శాస్త్రి ప్రెసిడెంట్( ఎస్.కె ఓ ఏ ఏ పి ) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానం వై ఎన్ ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమి బాపట్ల వాళు మరియు రెండు స్థానం ప్రకాశం జిల్లా వాళ్లు కైవసం చేసుకున్నారు. ఇందులో భాగంగా 40 బంగారు పతకాలు, 20 రజిత పత కాలు, 8 కాంస్య పత కాలు వై ఎన్ ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ బాపట్ల విద్యా ర్థులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఛాంపి యన్షిప్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్. మోహన్ రావు, ఛాంపి యన్షిప్ చీఫ్ రిఫరీగా ఎస్. వెంకటేశ్వరరావు వ్యవహ రించారు. విశిష్ట అతిథులుగా మన్నే శ్రీనివాసరావు, కె. మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

## మనసు పెట్టి చదివితే మంచి మార్కులు సొంతం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మనసు పెట్టి చదివితే పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చని ప్రముఖ మనోవిజ్ఞాన, వ్యక్తిత్వ వికాస నిపుణులు వెల్ విషర్ శంకర్ పదవ తరగతి బాలికలకు తెలియజేశారు. పి.వి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాలలో ఓల్డ్ స్టూడెంట్స్ అలుమినీ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షా ప్రేరణ శిక్షణను అందిస్తూ పరీశీలాత్మకంగా చదవాలని, క్లాస్ రూమ్‌లో టీచర్స్ చెప్పేటప్పుడు శ్రద్ధగా వినాలని, నేర్చుకున్న విషయాలను పరీక్షలలో నేర్పుగా సమర్థవంతంగా వ్రాయాలని శంకర్ తెలిపారు. మన మైండ్ పనిచేసే తీరును తెలియజేస్తూ పరిశీలన, ఏకాగ్రత పెంపొందించుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలను వివరిస్తూ చదువు పట్ల ఇష్టాన్ని పెంచుకుంటూ ఎలా కృషి చేస్తే అనుకున్నన్ని మార్కులు ఎలా సాధించవచ్చో సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు బి.లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు డి.మధు, డి.జ్యోత్స్నాదేవి, అల్యూమినీ సభ్యులు బి.వి.సుబ్బారావు, ఓ.నరసింహశాస్త్రి, యం. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## వైభవంగా సంగమ్మ తిరునాళ్ల



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని గురువాజీపేట గ్రామ పంచాయితీలో సంగమ్మతల్లి తిరునాళ్ళు ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. గ్రామస్థులు పూలబండ్లు ఏర్పాటు చేసి మేళతాళాలు బాణాసంచ వేడుకల మధ్య గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. కనిగిరి జెడ్పిటిసి మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, పిల్లి లక్ష్మనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి దేవుడి పూల బండ్లు గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

# డ్రైవర్స్ పాత్ర సమాజంలో మరువలేనిది: వైసీపీ ఇన్చార్జ్ తాటిపర్తి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మీలో నేనొక్కడిని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ హాజరైనారు. కార్యక్రమములో భాగంగా ముందుగా స్థానిక ఫారెస్ట్ చెక్పోస్ట్ నుండి ర్యాలీగా బయలుదేరి నటరాజు సెంటర్ నందుగల దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడనుండి శ్రీశైలం రోడ్డులో ఏర్పాటు చేసినటువంటి సభా వేదిక వద్దకు చేరుకొని సభకు అధ్యక్షతగా మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, సేఫ్టీ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్షావలి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తాటిపత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ సేఫ్టీ డ్రైవర్స్ సంక్షేమం కొరకు స్థానిక ఉపసర్పంచ్ దూదేకుల రసూల్ తమ సొంత నిధులతో వారికి ఇంటి నివేషణ స్థలాలను ఇచ్చుటకు ముందుకు రావడం ఎంతో అభినందనీయం విషయమని ఈ కార్యక్రమంలో తన వంతు పాత్రగా అక్కడ కొన్ని రకాల అభివృద్ధి పనులకు తాను సైతం సహకరించి అభివృద్ధి పరచి వారికి నివాసయోగమైన స్థలాలుగా మార్చుటకు కృషి చేస్తానని ఆయన రసూల్సేవలను కొనియాడారు. ముఖ్యంగా డ్రైవర్లు తమ జీవితంలో వారి వృత్తిపరంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటారని వారి కష్టసుఖాలు బాగా దగ్గరుండి తెలిసిన వ్యక్తులలో నేను ఒకడినని కనుక వారి సంక్షేమానికి ఎంత సేవ చేసినాఅది కొరవేనని ఆయన డ్రైవర్ల పాత్ర పై చాలా విపులంగా విశదీకరించారు. డ్రైవర్లు తన వద్దకు వచ్చి వారి న్యాయమైన కోర్కెలను చెప్పేసరికి వారి కోరికలు ఎంతో సమంజసంగా అనిపించాయని వారి కోర్కెలు తీర్చుటకు నేను అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్లకు ఐడెంటిటీ కార్డులు, పట్టా కాగితాలు ఇన్చార్జి తాడిపర్తి చంద్రశేఖర్ చేతుల మీదుగా డ్రైవర్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంతమంది డ్రైవర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి కండు వాలు వేసుకొని వారి ఆనందం వెలి బుచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిత్తూరి హారిక అధ్యక్షురాలు గుమ్మ పద్మజా ఎల్లేష్, జడ్పీటిసి లతా చంద్రకాంత్ నాయక్, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మాజీ జెడ్పీటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఎంపీపీ జోగి వెంకట్ నారాయణ, మండల సచివాల య కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, సర్పంచ్ వల్లభనేని పవన్ కుమార్, ఎక్కంటి రమాదేవి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదిత రులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయులకు హ్యాండ్ రైటింగ్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: "రాత బాగుంటే రీతి బాగుంటది"అనే నానుడి చదువుకి చక్కగా వర్తిస్తుందని మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పచ్చారు హరికృష్ణ అన్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాండ్ రైటింగ్ ఎక్స్పర్ట్ అయిన(జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత) ఉప్పా ల రామ్మోహనరా వును తమ ప్రాంత ఉపాధ్యాయులకు హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ ను నేర్పమని అడగటం జరిగిందన్నారు.ఈ మేరకు ఆయన అంగీకరించి ఈ నెల 8వ తేదీ ఐలవరం ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు ఆయన అంగీకరించినట్లు తెలిపారన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుందని హరికృష్ణ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఉత్సాహవంతులైన ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం గొరిగపూడి గ్రామం వద్ద కరకట్ట పై ద్విచక్ర వాహనం పై వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కదనం ప్రకారం కొల్లూరు మండలం జువ్వలపాలెం పంచాయితీ పరిధి లోని గుంటూరు గూడెం గ్రామానికి చెందిన గురిందపల్లి సామీ యేలు(38) తన బైకు ను రిపేరు చేపించుకునేందుకు శనివారం రేపల్లె వెళ్ళాడు.రిపేరు చేయించుకుని సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో బయలుదేరి వస్తుండగా ఒలేరు వంతెన పై నుండి కరకట్ట మీదుగా గుంటూరు గూడెం వెళ్ళుతుండగా మసకమసక చీకటి సమయం లో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది.ఆ రహదారిలో ఎలాంటి వాహ నాలు ఎక్కువగా తిరగవు.దీని కారణంగా వ్యక్తి పడిన సమాచారం ఏ ఒక్కరు తెలియక పోవటంతో తెల్లవారే వరకు కుటుంబ సభ్యులకు తెలియలేదు. రాత్రంతా కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తున్నప్పటికి ఎలాంటి సమాచారం తెలియరాలేదు. ఉదయం ఆరు గంటల సమయం లో సమీప గ్రామస్తులు ఫోన్ మోగడం చూసి కుటుంబ సభ్యులకు తెలియ పచ్చగా,కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో ఉండటంతో 108 వాహనం లో తెనాలికి తరలిస్తుండగా వెల్లటూరు సమీపంకు రాగానే మృతి చెందినట్లు తెలిపారు.ఈ మేరకు భట్టిప్రోలు హెడ్ కానిస్టేబుల్ ఎస్.నాగరాజు కేసు నమోదు చేసి శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

# టీడీపిలో 57 కుటుంబాలు చేరిక





కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. పామూరు మండలం దాదిరెడ్డిపల్లి సర్పంచ్ బద్దిపూడి శారమ్మ,మార్క్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పిసిపల్లి మండలం ముద్దపాడు ఉప సర్పంచ్ బండారు విష్ణు ఆధ్వర్యంలో 17 కుటుంబాలు వైసిపిని వీడి టీడీపిలో చేరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 56 నెలల్లో జరిగిన అభివృద్ధి సూన్యమని తెలిపారు. రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతున్నాయని అన్నారు. టీడీపి అధికారంలోకి వస్తే ఇంటింటికి కుళాయి, ట్రిపుల్ ఐటి, నిమ్స్, రైల్వే మార్గం, వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పి టీడీపీని ఆదరించాలని కోరారు. పామూరు, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, టీడీపి నాయకులు దేవరపు మాల్యాద్రి, ఉండెలా పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న మాగుంట రాఘవరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామిని ఆదివారం ఒంగోలు పార్లమెం ట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు యువనేత మాగుంట రాఘ వరెడ్డి, పలువురు నాయకులు దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, పలువు రు మండల నాయకులు, అర్చకులు మాగుంట రాఘవరెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం చైర్మన్, అర్చకులు మంత్రోచ్ఛరణల మధ్య మాగుంటరాఘవరెడ్డిని నాయకులను స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించగా అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు మహానై వేద్యం పూజాకార్యక్రమంలో పాల్గొని తదుపరి భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వామివారి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి, దేవస్థానం ఇఓ రమణారెడ్డి, చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, మండల వైసీపీ అధ్యక్షుడు భువనగిరి వెంకయ్య, జిల్లా కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వ రరెడ్డి, సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, ముడుమాల నారాయ ణరెడ్డి, జిల్లా వైసీపీ టియుసీ అధ్యక్షుడు మేకల బాలు, బోయమడుగుల సర్పంచ్ బొట్లా చిరంజీవి, మాగుంట మిత్రబృం దం స్థానికులు కె.వెంకట రావు, వై. నాగేశ్వ రరావు, కండక్టర్ మధు, ఉపాధ్యా యు డు సుబ్బరాయుడు, జి.వెంకటేశ్వ రరెడ్డి, నారాయణ, దేవస్థానం సిబ్బంది, మాగుంట అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి - జనసేన కూటమిదే అంతిమ విజయం

## కందుకూరులో ఎగరబోయేది పసుపు జెండాయే: ఇంటూరి





కందుకూరు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ఎంతమంది ఎమ్మెల్యే లను, ఎన్ని చోట్లకి మార్చి పంపినా ఉపయోగం లేదని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధించటం ఖాయమని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు పట్టణంలోని 21వ వార్డు కాళిదాసు వారి వీధి ప్రాంతంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల నుంచి స్థానిక ఎమ్మెల్యే మీకు ఎప్పుడైనా కనిపించారా, మీ ప్రాంతాలకు వచ్చారా అని స్థానికులను అడిగారు. ఎన్నికలకు ముందు ఆయన ఇంటింటికి ఓట్ల కోసం తిరిగారని, తర్వాత ఎప్పుడూ కనిపించలేదని స్థానికులు సమాధానం ఇచ్చారు. ఏదైనా సమస్యల గురించి స్థానిక నేతలను కలిసినా సరిగా సమాధానం చెప్పడం లేదని, పైగా ఇష్టం వచ్చినట్లు పింఛన్లు తీసేస్తున్నారని అనేకమంది మహిళలు వాపోయారు. చిన్న ఇల్లు కట్టుకోవాలన్నా ఇసుక కోసం వేల రూపాయలు పెట్టాల్సి వస్తుందని, వైసిపి నాయకులు మాత్రం ప్రతిరోజు ట్రాక్టర్లలో తరలిస్తూ అమ్ముకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్న అక్రమాలు కొన్ని మాత్రమే పైకి కనిపిస్తున్నాయని, ప్రజలకు తెలియకుండా అనేక దారుణాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, షేక్ రఫీ, రాయపాటి శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, కల్లూరి వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, ముచ్చు వేణు, షేక్ రూబీ, సయ్యద్ గౌస్ బాషా, షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాధాకృష్ణమూర్తిని పరామర్శించిన దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: గద్దలగుంట పాలెంలో నివాసం ఉంటున్న నగరా అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి, గద్దలగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఓగిరాల రాధాకృష్ణ మూర్తి ఈమధ్య ఆరోగ్య సమస్యతో చెన్నై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా తిరిగి రావడంతో మాజీ శాసన సభ్యుడు దామచర్ల జనార్ధన్ రాధాకృష్ణ మూర్తి నివాసంకి రావడం జరిగింది. తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. సుమారు గంట సేపు టైం కేటాయించి మా నివాసనికి వచ్చినందుకు కుటుంబ సభ్యులు, అన్నదమ్ముల కుటుంబ సభ్యులు, మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. అందరూ కలిసి మాజీ శాసన సభ్యుడు దామచర్ల జనార్ధన్‌కి చిరు సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓగిరాల రంగరావు, ఓగిరాల చంచయ్య, చిల్లర రమేష్, ఆరిగ శ్రీ నివాసరావు, పత్తి వీరనారాయణ, యం. రంగస్వామి, కొల్లా మధు, ఓగిరాల ప్రసన లక్ష్మీ దేవి, ఓగిరాల పద్మావతి, ఆరిగ శ్రీలక్ష్మీ, రావేళ్ళ కాశేశ్వరి, ఆవుల బ్రహ్మం, ఓగిరాల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చూపేందుకు కుట్టు శిక్షణా కేంద్రం

కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళలకు ఉపాధి చూపేందుకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి డాక్టర్ కవిత అన్నారు. మహాశక్తి



కార్యాలయంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కుట్టు శిక్షణా కేంద్రంను డాక్టర్ ముక్కు కవిత ఆదివారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ మహిళలు ఈ కుట్టు శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ కవితను తెలుగు మహిళలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఊహాశ్రీ, తెలుగు మహిళలు కరణం అరుణ, బొగ్గరపు శ్రీలత, షేక్ జహీరా బేగం, షేక్ వాజీదా, పార్వతి, తులసి, నారాయనమ్మ, దొరసాని, కరిమున్నీసా, వెంకట లక్ష్మీ, అమ్ములు, సల్మా, ఫాతిమా, సుధ, దుర్గ, ధనలక్ష్మీ, రవణ తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం

- టిడిపి జనసేన కూటమికి తిరుగులేని మెజారిటీ
- రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వం
- జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఎమ్మెల్యే గొట్టిపాటి విమర్శ



సంతమాగులూరు, మేజర్ న్యూస్ : రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వమని రానున్న ఎన్నికలలో ఈ కూటమి 160 సీట్లు సాధించడం ఖాయమని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలంలోని మిన్నెకల్లు గ్రామానికి చెందిన గాడిపర్తి లక్ష్మీనారాయణ తండ్రి సీతారామయ్య శనివారం మృతి చెందగా స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ఇక జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గం పాలనకు అరాచక చేష్టలకు ప్రజలు విసిగి వేసారి పోయారని జగన్ రెడ్డిని ఇంటికి పంపినందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చేందుకు జగన్ రెడ్డి చేయని ప్రయత్నం లేదని ఎక్కడికక్కడ టీడీపీ శ్రేణులు ప్రతిఘటించి ఎన్నికల సంఘం దృష్టికి తీసుకు వెళ్లడం ఫిర్యాదులు చేయడంతో ఏమి చేయాలో వైసీపీ నాయకులకు పాలు పోవడం లేదని ఆయన విమర్శించారు రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కంకణం కట్టుకున్నారని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు వేణుబాబు నాగు బోతు శ్రీను స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులకు టిడిపి అండగా ఉంటుంది

మద్రిపూడి,మేజర్‌న్యూస్: నాయి బ్రాహ్మణులకు వైఎస్ఆర్ ప్రభుత్వం ద్రోహం చేసిందని, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు.ఆదివారం మండలకేంద్రమైన మద్రిపూడి,జువ్విగుంట గ్రామాల్లో నాయి బ్రాహ్మణ కుల



సంఘాల నాయకులతో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.నాయి బ్రాహ్మణులు ఎవరూ అధైర్య పడాల్సిన పని లేదని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ నిచ్చారు.గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నాయి బ్రాహ్మణులకు వైకాపా హామీనిచ్చి అమలు చేయని పథకాలపై పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి,మాజీ జడ్పిటిసి తుల్లూరి నరసింహారావు,జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు పావులూరి సత్యం,నియోజకవర్గ సభ్యులు కె మోహన్‌రావు,జ్విగుంట మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీనివాసులు,పసుపులేటి సురేష్,పిచ్చయ్య,సత్యన్నారాయణ,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు అభివృద్ధికి మద్దతివ్వండి

- హైదరాబాద్‌లోని గిద్దలూరు వాసులతో ముత్తుముల సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: హైదరాబాద్ జంట నగరాల్లోని గిద్దలూరు నియోజకవర్గ వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థి అయిన తనకు మద్దతు తెలియచేసి, ప్రతీ ఒక్కరూ తనకు ఓటు వేయాలని, గతంలో తాను గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో తనకు అండగా నిలిచి గిద్దలూరులో మరింత అభివృద్ధి జరిగేందుకు తోడ్పడాలని అభ్యర్ధించారు. ఎన్నికల సమయంలో ప్రతీ ఒక్కరూ గిద్దలూరు నియోజక వర్గంలోని గ్రామాల కుటుంబ సభ్యులతో సహా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల పవన్ కుమార్ యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, మారుతోట మహేష్, తమ్మిశెట్టి రామా రావు, గిద్దలూరు నియోజక వర్గ వాసులు పాల్గొన్నారు.






## ప్రొఫెషనల్స్ కనెక్ట్ విత్ లీడర్‌లో దామచర్ల సత్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన ప్రొఫెషనల్స్ కనెక్ట్ విత్ లీడర్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన జోన్-1 కోఆర్డినేటర్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, జోన్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.








# 42 ఏళ్ళ 'శ్రీ ప్రతిభ' విద్యా ప్రస్తానం

ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పూనాదులు
నాణ్యమైన విద్యా బోధన, మెరుగైన వసతులు శ్రీ ప్రతిభ సొంతం
ఒంగోలులో ఘనంగా శ్రీ ప్రతిభ, శ్రీ గురుదత్త వార్షికోత్సవ వేడుకలు
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల 42వ, శ్రీగురుదత్త ఉన్నతపాఠశాల 17వ వార్షికోత్సవాలు ఒంగోలులోని పేర్నమిట్ట క్యాంపస్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.వి సుబ్బారావు, డాక్టర్ లావు రాంబాబు, యం.డి. (జనరల్), ఎయిమ్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్. రామలింగేశ్వరరావు (శ్రీ ప్రతిభ పూర్వ విద్యార్థి), వెంకటరమణ వైద్యసంస్థల అధినేత డాక్టర్. చంద్ర శేఖర్, డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, డాక్టర& జీవన్, అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, రిటైర్డ్ అడిషనల్ సూప రింటెండ్ ఆఫ్ పోలీస్ అడ్వకేట్ సుంకర సాయి బాబా, గుర్రం రవికుమార్(వ్యక్తిగత వికాసం శిక్షకులు), క్విస్ విద్యాసంస్థల కరస్పాడెంట్ డా. నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్‌ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనే యులు, ముఖ్యకార్యానిర్వాహణాధికారి సి.ఇ.ఓ నల్లూరి జయప్రకాష్ నారాయణలు హాజరై య్యారు. జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ ప్రతిభ కళాశాల ఏర్పాటుచేసి 42ఏళ్ళు అయిన సంద ర్భంగా వేలాది మంది విద్యార్థినీ విద్యార్థుల హర్షధ్వ నుల మధ్య శ్రీప్రతిభ కళాశాల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వ్యక్తి వికాస నిపుణుడు రవికుమార్ విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ విద్యార్థులకు చక్కటి సందేశం ఇచ్చారు. 42 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కారణమైనటువంటి సంస్థ శ్రీప్రతిభ విద్యా సంస్థలకు 42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్విస్ విద్యాసంస్థల అధినేత డా. నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి 42 సంవత్సరాలుగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు కృషికి నిదర్శనమే నేడు వేల మంది పిల్లలతో శ్రీప్రతిభ ప్రకాశం జిల్లాలోనే విద్యాపరంగా, ర్యాంకుల పరంగా ప్రథమస్థానంలో ఉన్నదని తెలియజేశారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆర్.జె.డి వి.విసుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. కళాశాల అధినేత శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా కళాశాల, పాఠశాలలో విద్యాభోదన జరుగుతుందన్నారు. అందు వల్లే ఇంటర్మీడియట్, పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో మార్కులు, ర్యాంకులు శ్రీప్రతిభ, శ్రీగురుదత్త విద్యా సంస్థల వశమవుతున్నాయన్నారు. అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయ బృందం తమ కళాశాల మరియు పాఠశాలలో వున్నారు. నూతనంగా వస్తున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యాభోదన కొనసాగిస్తూ విద్యార్థులను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజుతో కార్పో రేట్ స్థాయికి మించిన విద్యను అందిస్తున్న సంస్థలు శ్రీప్రతిభ, శ్రీ గురుదత్త అని అన్నారు. శ్రీ ప్రతిభ, శ్రీ గురుదత్త విద్యాసంస్థల ఛైర్మన్ విచ్చేసిన అతిథులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా 2022-23 సంవత్సరముగాను ఇంట ర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, ఎంసెట్, జెఇఇ మెయిన్స్ పరీక్షల ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు.కళాశాల ప్రారంభించినప్పటి నుండి వరుసగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తున్న సంస్థ శ్రీ ప్రతిభ, శ్రీ గురుదత్త విద్యాసంస్థలే అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ, జానపద, వెస్టన్ గీతాలకు ప్రదర్శించి నృత్యాల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు వైస్చర్మన్ నల్లూరి సీతారామాంజనే యులు, సి.ఇ.ఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ, వలేటి తిరుపతయ్య, పాలడుగు నాగ రాజు, కళాశాల డీన్ రవిచంద్ర, ప్రిన్సిపాల్ ఎ. గోపినాథ్, ఆధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది పర్యవేక్షించారు.

# రైతులకు రుణమాఫీ చేయాలి

8న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి
ఏపీ రైతు సంఘం నేతలు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఒక పర్యాయం రైతు, కౌలురైతులకు రూ.2లక్షల వరుకు అన్ని రకాల పంటరుణాలు మాఫీ చేయాలని, కరువు, తుఫానుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, పంటల భీమా పథకం వెంటనే చెల్లించాలని, రైతులు, కౌలు రైతులు సాగుచేస్తున్న ప్రతి ఎకరానికి రూ 15వేలు సాగు సాయం అందించాలని కోరుతూ ఫిబ్రవరి 8న కలక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమా రెడ్డి, కె. వీరారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వ హించిన మీడియా సమావేశంలో హనుమారెడ్డి, వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



రైతంగ సమస్యల పట్ల చిన్నచూపు చూస్తున్నాయ న్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు, సకాలంలో సాగునీరు అందించడంలో, సబ్సిడీలో విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. జిల్లాలో వెలు గొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటా యించి పూర్తి చేయటంతో పాటు, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రెండు, మూడవ నెంబర్ గేట్లను నిర్మించడంతోపాటుగా రెండు టీఎంసీల సాగర్ జలాలతో గుండ్లకమ్మ జలాశయాన్ని నింపాలన్నారు. అలాగే కాల్వలలో జంగిల్ క్లియరెన్స్ చేసి చివరి భూముల వరకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని అన్నారు. అలాగే ఒంగోలుతో పాటు 45 గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. పలు రైతాంగ సమస్యలపై ఈనెల 8వ తేదీన నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా సమితి నాయకులు ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శ్రీబాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో మంత్రి కారుమూరి చండీ హోమం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలో స్వయంభూగా వెలసిన మహాశక్తి సంపన్నురాలైన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుస్తు కొంగు బంగారం అయిన అమ్మవారి ఆలయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు దంపతులతో కుటుంబ సమేతంగా వేద పండితులు నాగఫణి శర్మ తన శిష్య బృందంతో సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో మేళతాళాలతో ఆదివారం చండీ హెూమం నిర్వహించారు. త్రిపురాంతకం దేవస్థానంలో భక్తులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా కోరిన కోరిక నెరవాలంటే ముందుగా వచ్చి బాలా త్రిపుర సుందరి అమ్మవారికి కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. అమ్మవారి ఆలయంలో క్షేత్రపాలకురాలుఉత్తర దిశగా ఉన్న చినమస్తా దేవి అమ్మవారి వద్ద ప్రత్యేకంగా అమ్మవారికి ఇష్టమైన పుష్పాలు పత్రాలతో, తీపి పదార్థములు, సుగంధ ద్రవ్యాలు, లవంగాలు, యాలకులు, మిరియాలు, జాజికాయలు, జాపత్రి, పూత మోదుగ, పూత తదితర వనమూలికలతో అమ్మవారికి సమర్పించి ఆవు నెయ్యితో దీపాలు వెలిగించి పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ స్వామి దేవాలయంలో రక్త కుండీ వద్ద చిన్నమస్త అమ్మవారి వద్ద బూడిద గుమ్మడికాయలను, పసుపు కుంకుమలతో పూజించిపచ్చ కర్పూరంతో హారతులు ఇచ్చి బలిహరణ చేశారు. అనంతరం చిన్న మస్తానమ్మ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి, పేద పండితులు శర్మ, వారి శిష్య బృందం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రభుద్ధ రిపబ్లికన్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా లింగంగుంట రామలింగం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రభుద్ధ రిపబ్లికన్ పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డా. దాసరి చెన్నకేశవులు ముఖ్య అథితిగా పాల్గొని జిల్లా అధ్యక్షునిగా లింగంగుంట రామలింగంని నియమించటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజ్యాధికారం వైపు పయనించినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షుడిని అందరు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాలె కృపారావు,గాయకుడు వద్ధిముక్కల సురేష్, లింగగుంట శ్రీను, పాండ్రా నాగరాజు, లింగంగుంట క్రాంతి కుమార్, మన్నెం రమేష్, సుదర్శి శ్రీను, వేల్చురి బాల కోటేశ్వరరావు, పాలేటి కోటి, తదితరులు పాల్గొన్నారు.





# బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం



మార్కాపురం, మేజర్‌న్యూస్: నికరంపల్లి గ్రామంలో మార్కా పురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తన యుడు కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మండలంలో నికరంపల్లి గ్రామ ంలో "భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు. ప్రతిఒక్కరి కష్టాలు తీరాలి అంటే తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యం అని తెలిపిన కందుల విగ్నేష్ రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

# పారిశుద్ధ కార్మికుల పనులను పర్యవేక్షించిన కమిషనర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని రహదారులపై, వీధులలోపారిశుద్ధ్యకార్మికులు చేపడుతున్న పనులను ఆదివారం కమిషనర్ వి.శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోడ్లన్ని శుభ్రంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.

## మహిళ పక్షపాతి సీఎం జగనన్న: ఇంచార్జ్ తాటిపర్తి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళ పక్షపాతిని వైఎస్ఆర్సిపి ఎర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు ఆదివారం స్థానిక శివ సదన్ డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా కోఆర్డినేటర్ కుందురు లక్ష్మిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలెం వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ డ్వాక్రా 573 గ్రూపులు 5649 సభ్యులకు నాలుగో విడతలో ఆసరా పథకం కింద మూడు కోట్ల 9 లక్షల రూపాయలను చెక్కులను సభ్యులు గ్రూపు సభ్యులకు అందజేశారు. నాలుగో విడతలో పూర్తిగా రుణమాఫీ చేస్తానని చెప్పిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ఘనత జగన్ అన్నకే దక్కిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఉన్న ఒక నిబంధనకు నిదర్శనం జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాలని నాలుగు సంవత్సరాలు నుండి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.



మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి జగనన్న చేయూత, వైయస్సార్ ఆసరా, విద్యా దీవెన లాంటి ఎన్నో పథకాలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచారని ఆయన తెలిపారు. ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని మంచి నిర్ణయం తీసుకొని తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మల్ల తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయితే రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి వాటిని అమలు చేసే తీరుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా తీర్చి ఒక్క సిద్ధి విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు కలిగి తమ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసపుతా హామీలు ఇచ్చి మహిళలను మోసం చేశాడని ఆయన తెలిపారు ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే మహిళలకు ఎన్నో పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మ పద్మజ, మేజర్ సర్పంచ్ చిత్తూర్ హారిక, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, బీసీ సెల్ నాయకులు గుమ్మా యల్లేష్, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, డి.చంద్రకాంత్ నాయక్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జయమ్మ, గుడిపాడు సర్పంచ్ వల్లపునేని పవన్ కుమార్, మాజీ ఎంపీపీ జోగి వై.వెంకటేశ్వర రెడ్డి, మండల సచివాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, ఏపిఎం దర్శనం పోలయ్య, ఆశీర్వాదం, సుబ్బాయమ్మ, మహిళలు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పది కుటుంబాలు టీడీపీలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఊళ్ళ పాలెం పంచాయితీ బావి వద్ద పల్లిపాలెం పది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో ఊళ్ళ పాలెంకు చెందిన సింగోత్ సుబ్బారావు, వల్లభుని రాజు, వల్లభుని యానాది, గొల్లపోతు బాబులు, గొల్లపోదు హరిచంద్ర వీరికి చెందిన 10 కుటుంబాలకు ఎమ్మెల్యే స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఊళ్ళ పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు కానాల బాలాజీ, బాయిరెడ్డి మురళి, నూతలపాటి కృష్ణ చైతన్య, కొక్కిలిగడ్డ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యడ్లపల్లి గ్రామంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు,కార్యకర్తలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆశయాలు, ఆదర్శాలపట్ల ప్రభావితమై, చంద్రబాబు నాయకత్వానికి ప్రజలంతా మద్దతుపలుకుతున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యాలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచేయాలని నిశ్చయించుకొని వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మహమ్మద్ సుల్తాన్ మరియు షేక్ ఖాజా వారితో పాటు దాదాపు 25 కుటుంబాలకు చెందిన వైసీపీ నేతలు,పలువురు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదుపరి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టో పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మహమ్మద్ సుల్తాన్ మరియు షేక్ ఖాజాతో పాటు 25 కుటుంబాలు పార్టీలోకి రావటం అనందం గా ఉందన్నారు. వారికి తెలుగుదేశం పార్టీ స్వాగత అభినందనలు తెలియచేస్తూ రాబోయే కాలంలో మనమందరం కలిసి పనిచేద్దాము అని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోనియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఆసరాతో మహిళా సాధికారిత: కోన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆసరా పథకంతో మహిళా సాధికారిత మెరుగవుతుందని శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు.కర్లపాలెం పి కె ఆర్ ప్లాట్స్ లో మండల సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా 4 వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది.4 వ విడత ఆసరా 9.81 కోట్లు పంపిణీ చేశారు. మండలం మొత్తం మీద 1079 గ్రూపులకు 10850 మంది సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ పాదయాత్రలో రుణమాఫీ చేస్తామని అక్కా చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకంను నవరత్నాలలోకి చేర్చి రుణమాఫీ చేసి ఇచ్చిన మాట జగనన్న నిలబెట్టుకొన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ ,ఎంపీపీ యారం వనజ ,ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ డి. సీతారామిరెడ్డి, యల్లవుల ఏడుకొండలు,తోట వెంక టరమణ, సమ్మెట వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం'

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో ఆదివారం చదవటం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. తదుపరి జాలాది మోహన్ ( ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు, ఉపాధ్యాయులు కవి, రచయిత, సోషల్ వర్కర్) పి.పేరయ్య విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పిల్లలకి మోటివేషన్ కథలు భోదించారు. వారు పిల్లలకి థామస్ అల్వా ఎడిషన్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, అబ్రహం లింకన్, సోక్రటీస్, నెల్సన్ మండేలా వంటి గొప్ప వ్యక్తుల జీవితంలోని క్రమశిక్షణను గురించి తెలిజేస్తూ పిల్లలు క్రమశిక్షణతో ఎలా విద్యను ఉండాలో అనే దాని గురించి చెప్తూ గ్రంథాలయంలో నిశ్శబ్ధంగా చదువుకోవాలి. పుస్తకాలు మ్యాగజైన్లు న్యూస్ పేపర్లు చదివేటప్పుడు అండర్లైన్ చేయటం కానీ, రాయటం కానీ చేయరాదు ఎక్కడినుండి తీసిన పుస్తకాలు అక్కడే ఉంచాలి. విద్యను అభ్యసించువారు విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులు మీరే



రేపటి దేశ నేతలు అలాంటి విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణతో నడుచుకున్న ఎడల గొప్ప వ్యక్తులు అవుతారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు మంచి పునాదులు వేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యం.శ్రీనివాసులు, టి.గోవిందమ్మ, కుమారి స్మైలీ, మంచికంటి వెంకటేశ్వరరెడ్డి, చావల సుధాకర్, పాఠకులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా చుండూరు జాషువా



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని జంపని గ్రామానికి చెందిన చుండూరు జాషువా మీ మిత్రులయ్యారు, ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు జెడిసెలం చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రం అందుకున్నారు, బాపట్ల లో జరిగిన జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతంకి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించి పార్టీ పదవుల నియామకానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు అందులో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు చుండూరు జాషువాకు జిల్లా ఉపాధ్యక్షుడు అప్పగించారు, కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గంట అంజిబాబు,పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బురగా సుబ్బారావు, పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి, అమృతలూరు మండల పార్టీ అధ్యక్షులు దేవరపల్లి అంబేద్కర్, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## కూలిపోయిన మూడంతస్తుల భవనం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీశైలం రోడ్డు నందు ఏర్పాటుచేసిన వాసవి లాడ్జి సముదాయం ఆదివారం తెల్లవారుజామున పేక మేడల కుప్పకూలిపోయింది. ఇటీవల ఆ లాడ్జి భవనం పరిసరాలలో నిర్మాణ నిమిత్తమై మట్టి పని చేసి ఉన్నందున డ్రైనేజ్ వాటర్ బేస్ మట్టంలోనికి దిగి భవనం బీటలు వాడడం జరిగింది. ఇది గమనించిన లాడ్జి నిర్వాహకులు గత రెండు రోజులుగా అప్రమత్తమై లాడ్జి లోనికి ఎవరికి ప్రవేశం లేకుండామూసి వేయడం జరిగింది. ఈ లాడ్జి నందు శ్రీశైలం వెళ్ళు ఇతర రాష్ట్రాల యాత్రికులు బస్సులలో వచ్చి వారు బస చేయుట కూడా జరుగుతూ ఉన్నది అయితే ముందస్తుగా ఈ ప్రమాదాన్ని పసిగట్టి ఎవరికి ఇవ్వకపోవడంతో భారీ ప్రమాదం తప్పినట్లుగా చుట్టుపక్కల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా ప్రమాదాన్ని ముందే పసిగట్టడంతో ఈ



ప్రమాదం నుండి తప్పించుకోవటం జరిగింది. ఈ కూలిపోయిన భవనం విలువ సుమారు ఒక కోటి 50 లక్షల రూపాయలుగా ఉంటుందని భవన యజమాని పరుచూరి సుబ్బారావు ఫోన్ ద్వారా తెలిపారు. ఈయన ఉద్యోగ నిమిత్తం అమెరికాలో ఉంటున్నట్లుగా వారి బంధువులు తెలిపారు.

## జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడం ద్వారా క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతదేశంలో ప్రతి సంవత్సరం 20,000 మందికి పైగా క్యాన్సర్ బారిన పడుతున్నారని వారిలో పదివేల మంది పైగా మరణిస్తున్నారని, పురుషులలో ముఖ్యంగా పొగత్రాగడం వల్ల గొంతు, లంగ్స్, నోటి క్యాన్సర్ విరివిగా వస్తున్నాయని, పల్లె ప్రాంతాల్లోని మహిళలు పొగాకు నమలడం, చుట్టలు త్రాగడం వలన కేన్సర్ బారిన పడుచున్నారని, పట్టణ మహిళలు రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ల బారిన పడుతున్నారని దీనికి ముఖ్యంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుం డా జీవితాలను కాపాడుకోగల మని హెచ్‌సిజి ఎమ్ఎన్ఆర్ క్యాన్సర్ హాస్పి టల్ వైద్యులు డాక్టర్ ఎన్ రమణారెడ్డి



పేర్కొన్నారు. ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్, జెసిఐ అల్యూమిని క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రంగారాయుని చెరువు కట్టపై గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద క్యాన్సర్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సిజి ఎంఎన్ ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్. రమణారెడ్డి, డాక్టర్ ఆర్.వి.రఘునందన్, డాక్టర్ అమర్నాథ్ లు పాల్గొని సభాసదులకు క్యాన్సర్‌పై అవగాహన కలిగించారు. 300 మందికి పైగా పాల్గొన్న క్యాన్సర్ అవగాహన సదస్సులో షుగర్, బిపి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ క్యాన్సర్ మహమ్మారిపై స్కూల్స్, కాలేజీ, వివిధ సంఘాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఐ చైర్మన్ పి.నందకుమార్, అధ్యక్షులు కె.వరుణ్ కుమార్, లైన్స్ క్లబ్ సిటిజన్ అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, కార్యదర్శి నోబుల్ చరియన్, కోశాధికారి అడపాల వెంకటేశ్వర్లు, పూర్వ క్లబ్ అధ్యక్షులు నైనాల రామకృష్ణ, సూరే ఏడుకొండలు, కసిబిసి నాగేశ్వరరావు, పువ్వాడ రాజేష్, తిరుపతిరెడ్డి, డివి రాఘవ, జోన్ చైర్మన్ చిట్టెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, మంగళగిరి నరసింహ రావు, కోసూరి శ్రీదేవి, హాస్పటల్ సిబ్బంది శరత్ బాబు, శ్రావణి, శ్రీవాణి, నరసమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు దర్శిలో బూచేపల్లి ఎన్నికల ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీలో సోమవారం వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని బూచేపల్లి వ్యక్తిగత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్. పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని తెలిపారు. 1వ వార్డులోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుండి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా దొనకొండ మండలంలోని చందవరం గ్రామంలో సాయంత్రం 4గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తునారన్నారు.

## ఎస్ఐని కలసిన టిడిపి నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శివన్నారాయణను టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తెలుగు రైతు నాయకులు అంబటి గోవిందా రెడ్డి, ఐటిడిపి మండల కన్వీనర్ పత్తిపాటి అంజి కౌన్సిలర్ నక్క రంగ కలిశారు. అనంతరం ఎస్ఐని పూలమాల, శాలువాతో సన్మానించారు.

## మాల మహానాడు యూత్ అధ్యక్షులుగా కిషోర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం మాల మహానాడు యూత్ అధ్యక్షులుగా పులి కిషోర్ ఎంపిక అయ్యారు. ఆయన ముండ్లమూరు మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కిషోర్‌కి మండల జనసేన అధ్యక్షులు తోట రామారావు అభినందనలు తెలిపారు. మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## బిసిలకు అండగా టీడీపీ

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని బిసిలకు టిడిపి అండ అని కౌన్సిలర్ బత్తుల తిరుపతయ్య అన్నారు. శివ రాజ్ నగర్‌లో ప్రతి పల్లెకు ప్రజా యాత్ర కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా దర్శిలోని శివరాజ నగర్‌లో బీసీ నాయకులు దర్శి మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల తిరుపతయ్య అధ్యకతనా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బత్తుల తిరుపతయ్య మాట్లాడుతూ బీసీల కోసం టీడీపీ పార్టీ నిరంతరం అండగా ఉంటుంది అని, వైసీపీ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ, ఏలూరి సాంబ శివరావుపై పెట్టిన అక్రమ కేసును ఖండించారు. ఇలాంటి అక్రమ కేసులు పెట్టి గెలవాలి అని, వైసీపీ కుట్రలు పనికి రావు అన్నారు. రాష్టంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతో ప్రభుత్వ ఉద్యో గస్తులను వేదిస్తోంది అని అన్నారు. రాష్టములో వైసీపీ పార్టీని తుదముట్టించిండానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల త్రినాథ్, బాలరంగయ్య, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.



## షర్మిల పర్యటన వాయిదా

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటన వాయిదా పడినట్లు దర్శి ఇంచార్జ్ పుట్లూరి కొండా రెడ్డి, జిల్లా యువజన కార్యదర్శి క్కేపు కృష్ణ రెడ్డి తెలిపారు. ముండ్ల మూరు మండలంలోని పులిపాడులో షర్మిల పర్యటనను 7న ఖరారు చేశారు. అందులో భాగంగా ఆదివారం పులిపాడులో ఆమె బహిరంగ సభకు ఏర్పాట్లును కొండారెడ్డి చేశారు. అంతలోనే ఆమె పర్యటన వాయిదా పడిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



# సామాన్యులకు సైతం చట్టాలపై అవగాహన ఉండాలి

## - న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నటరాజ్ కుమార్





కొమరోలు, మేజర్‌న్యూస్: సామాన్యులకు సైతం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అది ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరికి అవసరమని దాని వల్ల వారికి సమస్యలు ఎదురైనప్పుడు అవి పరిష్కరించుకునే దానికి అవకాశం ఉంటుందని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఉలవపాడు శ్రీవేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నటరాజ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల అధ్యాపకుడు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సుంకర సాయి బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటీ తాసిల్దార్ వీరయ్య, ఎంఈఓలు రమణయ్య, ప్రసాద్ రావు మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సు గ్రామీణ స్థాయిలో ఏర్పాటు చేయడం, గ్రామంలో సమస్యలు తెలుసుకొని, గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కలిగించటం అభినందనీయమని, న్యాయదేవత మా ప్రాంతానికి వచ్చినట్లు ఉందని వారు అన్నారు. అనంతరం న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.నటరాజ్ కుమార్‌లు మాట్లాడుతూ నేటి సమాజంలో మనుగడ సాగించాలంటే ప్రజలకు తప్పక చట్టాలపై అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే తమ కళాశాల ద్వారా గ్రామీణ స్థాయిలో న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి కళాశాల ప్రారంభం నుండి చట్టాలపై అవగాహన పరిచి చైతన్యవంతులు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. న్యాయశాఖ, న్యాయ కళాశాల అలాగే ఆయా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేసే న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సుల ద్వారా ప్రజలు చట్టాలపై అవగాహన ఉండాలని అలాగే న్యాయ విద్యార్థులు కూడా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. భారతదేశంలో చట్టాలపై సామాన్య ప్రజలకు సరైన అవగాహన లేక సమస్యలను ఎదుర్కోవడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలం చెల్లిన చట్టాల స్థానంలో నూతన చట్టాలు రూపకల్పనకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటూ ఉన్నాయని నూతన చట్టాల సవరణలపై ప్రజలు, న్యాయ విద్యార్థులు సరైన అవగాహన కలిగి ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించడంలో సమస్యలను ఎదుర్కోవటానికి సరైన మార్గం దొరుకుతుందని సూచించారు. ప్రతి వ్యక్తి భారత రాజ్యాంగం, భారతదేశ చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకోసమే న్యాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇటువంటి న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని దాని వల్ల అన్ని రకాల ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే సమాజంలో జరుగుతున్న అన్యాలను అరికట్టడానికి న్యాయవాదులు సామాన్య ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందించాలన్నారు. అందుకోసమే ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల లీగల్ ఎయిడ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఉచిత న్యాయ సేవలు కోసం తమ కళాశాలను సంప్రదించాలని గుర్తు చేశారు. అలాగే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన గ్రామంలో మౌలిక వసతులు, ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందో కూడా ప్రణాళిక తయారు చేసుకొని వాటిని పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి అవసరమైతే తమ న్యాయ కళాశాల ద్వారా కావాల్సిన న్యాయ సహకారాన్ని అందించి ఉత్తమ గ్రామాల రూపకల్పన కూడా కృషి చేయాలన్నారు. అలాగే ఇటీవల మారిన చట్టాల గురించి సభ దృష్టికి తీసుకువస్తూ ప్రాముఖ్యంగా థర్డ్ జెండర్ వారికి వర్తించే చట్టాలను, వారితో సామాన్య ప్రజలు ఉండాల్సిన విధానాన్ని ఒకవేళ చట్టం అమలు అయితే, అందుకు చట్టంలో వేసే శిక్షలు గురించి వివరించి తెలియజేయడం జరిగింది. అనంతరం ఫైనలియర్ విద్యార్థులు లోక్ అదాలత్, రైట్ టు ఎడ్యుకేషన్, ఫోక్సో యాక్ట్, యంవి యాక్ట్ మెయింటినెన్స్ యాక్ట్, ఆర్టిఐ యాక్ట్, రైట్స్ ఆఫ్ అరెస్ట్, ప్రోహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజెస్, సరోగసి, ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్, తదితర అంశాలపై గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం అతిథులకు, న్యాయ విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమొంటోలను అందజేసి సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆళ్ల హరిబాబు, సిబ్బంది ఎం.శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, సుబ్బారావు, గ్రామ ప్రజలు, న్యాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధి నిర్ధారణకు వైద్య పరీక్షలు తప్పనిసరి



చీరాల, మేజర్ న్యూస్: వ్యాధుల నిర్ధారణకు వైద్య పరీక్షలు తప్పని సరిగా చేయించాలని అప్పుడే ఖచ్చితమైన వైద్య సేవలందించ గలమని ప్రముఖ రేడియాజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ సిటిజన్ కార్యాలయంలో గాదె హరిహరరావు అధ్యక్షతన ఉచిత షుగర్, కీళ్ళ నొప్పులు, గుండెపోటు, మల బద్ధకం తదితర వ్యాధులకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీకాంత్‌చే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వయస్సు పెరిగిన వారు వీలైనంత వరకు ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంటూరి వీరబ్రహ్మం, సింహాద్రి యలమందారెడ్డి, యం కోటేశ్వరరావు, జరీ నాగేశ్వరరావు, మునీముల్లా ఖాన్, రావి జగన్మోహనరావు, ఐతా రవీంద్రనాధ్ తదితర సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వాడరేవు మత్స్యకారులు



చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి మండలంలోకి చేరిన వాడరేవు మత్స్యకారులను నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సాధరంగా ఆహ్వానించారు. స్థానిక పార్టీ కార్యాలంయలో ఆదివారం మండల అధ్యక్షుడు ధోని కనకరాజు నాయకత్వంలో వాడరేవు మత్స్యకారులు టిడిపి కండువాను ఎంఎం కొండయ్య చేతుల మీదుగా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ టిడిపి పాలనో మత్స్యకారులకు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా బోట్లు, వలలు, ఇంజన్లు, ఐస్ బాక్సులు, దిక్సూచిలు సబ్సిడీపై పొందామని గుర్తు చేశారు. నారా చంద్రబాబునాయుడు రానున్న ఎన్నికల్లో గెలిస్తే అందించే సంక్షేమ పథకాల మ్యానిఫోస్టో పట్ల ఆసక్తి కల్గిన తెలుగుదేశం పార్టీలోకి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో చేరామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులున్నారు.

## ప్రాణహిత హాస్పటల్‌లో క్యాన్సర్ వైద్యం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: క్యాన్సర్ వైద్యం కోసం చీరాల పరిసర ప్రాంతాల ప్రజలు సుధూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని చీరాల ప్రాణహిత హాస్పటల్‌లో క్యాన్సర్ వైద్యం అందుబాటులోకి తెచ్చామని డాక్టర్ శివానీ చాపరాల సూచించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ప్రాణహిత హాస్పటల్‌లో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ శివానీ బృందం నిర్వహించి, ఉచితంటా వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాని చాపరాల మాట్లాడుతూ క్యాన్సర్ వైద్యం కోసం చీరాల పరిసర ప్రాంత ప్రజలు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు. చీరాల పరిసర ప్రాంతాల పరిధిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శివానీ సూచించారు. ఈ



కార్యక్రమంలో జి పృధ్వి, ఎండి జనరల్, ప్రముఖ గైనకాలజిస్ట్ షణ్ముఖ శ్రీ తదితర వైద్యలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిమి సుధాకు ఆర్థిక సహాయం

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని కట్ట కింద పాలెం కు చెందిన పరిమి సుధా ఇల్లు శనివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమ రెడ్డి సోదరులు నరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి ఆదివారం ఉదయం అగ్నికి ఆహుతైన ఆ ఇంటిని పరిశీలించారు. బాధితురాలు సుధా ను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయనతోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ లక్కెన బోయిన ఎస్తేరమ్మ రవికుమార్, 17వ వార్డు కౌన్సిలర్ జబ్బర్, బాపట్ల జిల్లా యువజన విభాగం కార్యదర్శి వైకుంఠ రవితేజ, మోటుపల్లి శివరామకృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే సిఎం జగన్ ధ్యేయం

### – మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని మార్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఏలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవణం,వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.అనంతరం సల్లూరు గ్రామంలో బిసి,ఎస్సీ కాలనీలలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు ఆయన శంఖుస్థాపన చేశారు.పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోవానికి వచ్చిన ఎమ్మెల్యే కేపికి మాజీ ఏఎంసి ఛైర్మన్ గుజ్జుల రమణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డిలు ఘన స్వాగతం పలికారు.శాలువాలు కప్పి ,పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ ఏసోబు,కేవి రమణారెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్ వై వెంకటేశ్వర్లులు,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,తలమల్ల సుబ్బారావు,ఆర్యవైశ్య నాయకులు తాతా సత్యన్నారాయణ,ఎస్సీసెల్ నాయకులు భాను,మైనార్టీ నాయకులు ముల్లా హసన్‌వలి,గుంటూరి శ్రీనివాసరెడ్డి,కసిరెడ్డి రమణారెడ్డి,భేతా ప్రకాశ్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి ధర్మవరపు రామిరెడ్డి,ధర్మవరపు సుబ్బారెడ్డి,ధర్మవరపు రామస్వామిరెడ్డి,గుజ్జుల శ్రీనివాసరెడ్డి,గుజ్జుల ఆంజనేయరెడ్డి,గుజ్జుల అంజిరెడ్డి,,దర్మవరపు రమణారెడ్డి,గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి,పిఆర్ డిఇ శ్రీధర్‌రెడ్డి,పిఆర్ ఏఇ షేక్ మస్తాన్‌వలి,విఆర్వో మురళి,పంచాయతీ కార్యదర్శులు శేషగిరి,ధర్మవరపు ప్రసాద్‌రెడ్డి,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## యువ రచయితలకు స్ఫూర్తిదాయకం దేవపాలన కావ్యాలు

అద్దంకి, మేజర్ న్యూస్: డాక్టర్ యు దేవ పాలన కావ్యాలు నేటి యువ రచయితలకు స్ఫూర్తిదాయకమని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల మారం వారి సేవా సదన్ నందు పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల సాహితీ పురస్కార సభ ఆదివారం ఉదయం జరిగింది. లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ మట్టిని, కర్షకుని, కార్మికుడ్ని వస్తువులుగా తీసుకొని అభ్యుదయ భావాలతో చక్కని చిక్కని కవిత్వాన్ని తన కావ్యాలలో అందించారని అన్నారు. వామరాజు వెంకటేశ్వరరావు సభాహ్వానం చేయగా సన్మాన గ్రహీత పరిచయాన్ని ఓరుగంటి శ్రీనివాసరావు చేశారు. పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు గురించి కొండ కావూరి కుమార్ వివరించారు. దేవపాలన వ్రాసిన వేట కొడవలి, వేదన విపంచి, బ్రతుకు బాట, జ్ఞానపదం, చందలూరు చరిత్ర పుస్తకాలపై శ్రీమాన్ నారాయణ బాలసుబ్రమణ్యం, డివిఎం సత్యనారాయణ, వారణాసి రఘురామ శర్మ, లక్కరాజు శ్రీనివాసరావు, ఇలపావులూరి శేష తల్ప సాయి ప్రసంగించారు. జానపద కళలకు జై కొట్టిన సాహితీ కారుడు, పల్లె పాటకు పట్టం కట్టిన కవి, అన్నం పెళ్ళను నోటికి అందించిన అన్నదాతకు పెద్దపీట వేసిన కర్షక పక్షపాతి దేవ పాలన అని పలువురు వక్తలు కొనియాడారు. దేవ పాలన సేవలను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఇప్పగుంట మల్లికార్జునరావు అభినందించారు. అనంతరం పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల సాహితీ పురస్కారం - 2024 అందించడంతోపాటు ఐదు వేల రూపాయల నగదును, పట్టు వస్త్రాలను, జ్ఞాపికను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు అందజేశారు. సాహితీ మిత్రమండలి కార్యవర్గం గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ ఫణీంద్రబాబు, కోరే సురేంద్రనాథ్, పోలిరెడ్డి, మల్లది శ్రీనివాసరావు, వామరాజు వెంకటేశ్వర్లు, ఓరుగంటి ప్రసాదరావు, లక్కరాజు విశ్వమోహన్, కామేశ్వర శర్మ, లేవీ ప్రసాద్, శ్రీనివాసరావు, సుబ్బారావు, గోపినాదం, హరినాథ్, కూరపాటి రామకోటేశ్వరరావు, పసుపులేటి ఆంజనేయులు, హరిబాబు, నరసింహారావు, కోటయ్య, ఊటుకూరు రామకోటేశ్వరరావు, మారం కోటేశ్వరరావు, నర్రా శ్రీలక్ష్మి, పొడపాటి కృష్ణారావు తదితరులు ఉన్నారు.



## మండలంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండలం లోని పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ ఆదివారం కలిసి పరామర్శించారు. మండలంలోని రామకూరు గ్రామంలో గోకనకొండ చంద్రశేఖర్ ఊపిరి తిత్తుల సమస్యతో అనారోగ్యం బారినపడడటంతో, వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్తితి



గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతకాయల కోటయ్య కాలు శస్త్రచికిత్స చేయించుకోగా, వారిని పరామర్శించారు. గ్రామానికి చెందిన వెంపరాల సాంబయ్య ఇటివలే మృతి చెందగా, రవికుమార్ వారి నివాసానికి వెళ్లి సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా కొల్లూరి రామ కోటేశ్వరరావు ఇటివల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కల్లూరి భూలక్ష్మి కాలి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించారు. మాలెంపాటి అంజనేయులు ఇటివల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆంజనేయులు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పెనుబోతు పేరయ్య కాలి శస్త్రచికిత్స చేయించుకోగా, వారిని పరామర్శించారు. రాయిని సీతారావమ్మ ఇటివల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి సీతారావమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పవరం గ్రామంలో తాళ్లూరు శివ గుండెపోటుతో మృతి చెందగా, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పెడవల్లి అశోక్, మాజీ సర్పంచ్ మానం సుబ్బారావు, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ విజయంలో భాగస్వాములం అవుతాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయంలో మేము కూడా భాగస్వాములం అవుతామని 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం మరియు పైడి రాజేష్‌తో పాటు గరికపాటి సుధీర్‌లు శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తితో అన్నారు. ఒంగోలులోని కరణం వారి నివాస గృహంలో ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన సల్లూరి సత్యానందం, పైడి రాజేష్, గరికపాటి సుధీర్‌లు కరణం బలరాంను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేవారు. ఈ సందర్భంగా సల్లూరి సత్యానందం, పైడి రాజేష్, గరికపాటి సుధీర్‌లు మాట్లాడుతూ కరణం బలరాం మరియు కరణం వెంకటేష్‌బాబు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై వారికి మా మద్దతు తెలుపుతున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో కరణం వెంకటేష్‌బాబుతో కలిసి పనిచేసి వైసీపీ విజయానికి మా వంతు పూర్తి సహాయ, సహకారాలో అందజేస్తూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోంద్రు బాబ్జి, వాసిమల్ల బ్రదర్సు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి

పొదిలి,మేజర్‌న్యూస్: పట్టణంలోని 2,4,5,6 సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌లను ఆదివారం మార్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు.ఏపిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో జగన్‌ను మరో మారు ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కేవి రమణారెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్‌లు కోటేశ్వరీ శ్రీనివాస్,వై వెంకటేశ్వర్లులు,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మాదాలవారిపాలెం సొసైటి అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డి, శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు,మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాల రమేష్,మాజీ ఎంపిటిసి షేక్ బందీసాహెబ్, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి,మాజీ వార్డు సభ్యులు ఛోటా ఖాశిం,యూత్ పిచ్చిరెడ్డి,దోర్నాల చిన్న వెంకటరెడ్డి,గోరె వెంకటేశ్వరరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు భాను,నగర పంచాయితీ బిసి సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరశిం హులు, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్,మైనార్టీ నాయకులు ముల్లా హసన్‌వలి,మందలపు శ్రీనివాసరెడ్డి,పిఆర్ డిఇ శ్రీధర్‌రెడ్డి,పిఆర్ ఏఇ షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్ ఔధార్యం ఆదర్శనీయం

చీరాల, మేజర్ న్యూస్: ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు కొనియాడు తున్నారు. గుంటూరు కొనక్ డయాగ్నోస్టిక్ సహకారంతో ఆదివారం ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ గ్రౌండ్‌లో ఉచిత డయాబెటిస్ మరియు వైద్య పరీక్షలను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత పరీక్ష లకు విచ్చేసిన వారందరికీ అల్పాహారాన్ని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాటు చేశారు. అనంతరం కోట్య అనాధ వృద్ధాశ్రమానికి బియ్యం బస్తాను బహుకరించారు. ఈ కార్యక్ర మంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురు ప్రసాద్, గొడవర్తి సుధాకర్ రావు, అమరా వీరాంజనేయులు, మేదూరి శ్రీనివాస రావు, టీఎల్ ప్రతాప్, చింతా రమేష్, దోగుపర్తి వెంకట సురేష్, బధిరీనాథ్, నారాయణ, కేవీ సుబ్బారావు, రాయుడు, రామేశ్వర ప్రసాద్, సాయిబాబు, మణి, శివాజి తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరిపై అక్రమ కేసులు పెట్టడం దారుణం

కారంచేడు, మేజర్ న్యూస్: పర్చూరు శాసన సభ్యుడు అయిన బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావుపై అధికార పార్టీ నాయకులు అక్రమ కేసులు పెట్టడం దారుణమని టిడిపి రాష్ట్ర ఆర్‌టిఎస్ కో-ఆర్డినేటర్ కొల్లా సుబ్బారాయుడు అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నందున అధికార పార్టీ నాయకులపై కొల్లా సుబ్బారాయుడు ధ్వజమెత్తాడు. ఈ సందర్భంగా కొల్లా సుబ్బారాయుడు పర్చూరు నియోజక వర్గంలో ఓటర్ల లిస్టులో అవకతవకలు ఫారం-7లు అక్రమంగా పెట్టిన వాటి మీద పోరాడం చేయడం, నియోజకవర్గంలో టిడిపి పటిష్టతకు ఏలూరి చేస్తున్న కృషి చూసి ఓర్వలేక ఇటువంటి దారుణాలకు అధికార పార్టీ నాయకులు పాల్పడుతున్నారని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని కొల్లా సుబ్బారాయుడు డిమాండ్ చేశాడు. ఎమ్మెల్యే ఏలూరిపై అధికార పార్టీ చేస్తున్న అవినీతి ఆరోపణను మేము ఖండిస్తున్నామని అన్నారు.





## భాజాపా కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ఘట్టమనేని

కందుకూరు,మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా సీనియర్ నాయకులు ఘట్టమనేని హరిబాబును నియమించినట్లు నెల్లూరు జిల్లా భాజపా బాధ్యులు గాజుల వెంకయ్య నాయుడు తెలిపారు.పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా విధివిధానాలను తెలియపరచి కార్యక్రమం విజయవంతనికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ బ్రహ్మారెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి సుండి మురళీధర్ యస్. టీ. మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం ఓ బి సి మోర్చా పట్టణ శాఖ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు కార్యదర్శి ఎల్లంపల్లి శ్రీధర్ సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య నవ్వులూరి రాజేష్ గొడ్డటి బాల రాఘవులు తానికొండ కోటయ్య దార్ల మధుసూదన రావు విస్తారక్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరుసిటి వైకాపా ఇన్‌చార్జ్ ఖలీల్‌ను కలిసిన కందుకూరు వైకాపా నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జి గా నియమితులైన డిప్యూటీ మేయర్ మొహమ్మద్ ఖలీల్ అహమ్మద్ కు కందుకూరు పట్టణ వైఎస్ఆర్ సీపీ కందుకూరుపట్టణ అధ్యక్షుడు షేక్,రఫీ



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో మైనారిటీలు కార్పొరేటర్ల కే పరిమితం కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో మైనారిటీ సోదరులు కార్పొరేటర్ గా గెలిచి డిప్యూటీ మేయర్‌గా కూడా ఉన్నత స్థానం సంపాదించుకోవడం జరిగింది అన్నారు. నెల్లూరు చరిత్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మైనారిటీ సోదరులు ఖలీల్ ను నెల్లూరు నగర నియోజక వర్గ ఇన్చార్జిగా నియమించడం శుభపరిణామం అని జిల్లా వ్యాప్తంగా మైనారిటీలు సంతోషించే విధంగా సామాన్యునికి పెద్దపీట వేసిన జగనన్నకు కృతజ్ఞతలు తలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా కో-కన్వీనర్ అయుబ్ ఖాన్ పఠాన్, షేక్.సలామ్, షేక్.సుల్తాన్, చుండి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో చికిత్స పొందుతున్న లక్ష్మమ్మకు పెన్షను అందించిన చీమకుర్తి వాలంటీరు ప్రవల్లిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సొంత ఖర్చులతో గుంటూరు వెళ్లి హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్న మూలే లక్ష్మమ్మకు వితంతు పెన్షను చీమకుర్తి వాలంటీరు ప్రవల్లిక అందజేశారు. వివరాల్లోకి వెళితే చీమకుర్తి మున్సిపాలటీ పరిధిలోని కొత్తకుమ్మరిపాలెం (7వ సచివాలయం)లోని 18వ వార్డు వాలంటీరు గుంటూరి హెప్సిక ప్రవల్లిక గుంటూరులోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మూలే లక్ష్మమ్మకు వితంతు పెన్షనును ఆసపత్రికి వెళ్లి



అందజేశారు. తన సొంత ఖర్చులతో గుంటూరు వెళ్లి పెన్షను అందజేసి వచ్చిన వాలంటీరు ప్రవల్లికను స్థానిక వార్డు కౌన్సిలరు షేక్ ఖాజా, వార్డు కన్వీనరు బాపతు రమణమ్మ, వార్డు అడ్మిన్ గొంగాటి ఎజ్రా, వార్డు వెల్ఫేర్ రావులపల్లి తిరుపతయ్య అభినందనలు తెలియజేశారు.

# టిడిపిలో చేరిన 15 కుటుంబాలు

గుడ్లూరు,మేజర్‌న్యూస్: మండలంలోని తెట్టు గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు చెందిన వారు వైకాపాకు వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెట్టు లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరికీ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పసుపు కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. పంచాయతీ 10 వ వార్డు సభ్యుడు సయ్యద్ సుభాని, దర్గా మాజీ ప్రెసిడెంట్ షేక్ సుల్తాన్ బాషా, దర్గా మాజీ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, యనమల బాలకృష్ణ, షేక్ సుల్తాన్, షేక్ రియాజ్, మస్తాన్ వలీ, షేక్ బాదుల్లా, కోటేశ్వరరావు, కన్నెగంటి రామమూర్తి, యాకసిరి శివ, పోట్లూరి మణి, చలంచర్ల ప్రభాకర్, పోట్లూరి శ్రీనివాసులు, చలంచర్ల గోపి కుటుంబాలు వారు పార్టీలో చేరారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ళు ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా ఉతుత్తి కబుర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైసిపి పాలనలో వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గం మరింత తీవ్రంగా నష్టపోయిందన్నారు. ముస్లింలు తమకు జరిగిన అన్యాయంపై ఆగ్రహంతో ఉన్నారని, అభివృద్ధి అన్నది కేవలం తెలుగుదేశం పార్టీతోనన్న వాస్తవాన్ని గ్రహించి తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. ముస్లిం నాయకుల రాకతో తెట్టు గ్రామంలో టిడిపి మరింత బలపడిందని తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో



ఏర్పడబోయే ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. తనను మీలో ఒకరిగా భావించి, ఈసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, మాజీ సర్పంచ్ మద్దసాని వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు షేక్ పెదబాబు, జిలాని, బుజ్జి, రఫీ, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, ఖాజామీయా, చిత్తారి మల్లికార్జున, గద్దగుంట శ్రీనివాసులు, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, మెడికల్ బాబు, గద్దగుంట రామకృష్ణ తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసిపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర



మద్దిపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మందా లింగరాజు తన అనుచరులతో ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, జిల్లా ఇంచార్జి గంటా అంజిబాబు, సంతనూతలపాడు నియోజకవర్గం నాయకులు పసుమర్తి సుధాకర్ సమక్షంలో చేరడం జరిగింది.

## నూతన ఎస్సైగా త్యాగరాజు బాధ్యతలు స్వీకరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఎస్సైగా టి.త్యాగరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సంధర్భంగా ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న కె.మాధవరావు కొనకనమిట్ల మండలానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో నెల్లూరు డిసిఆర్బీలో పనిచేస్తున్న ఎస్సై టి.త్యాగరాజును నియమించారు.

## ఐటా - ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) ప్రకాశం జిల్లా కార్య వర్గ సమావేశం స్థానిక మార్కాపురం ప్రెస్ క్లబ్ నందు ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి



మఖ్య అతిథిగా "ఐటా" రాష్ట్ర అద్యక్షులు అబ్దుల్ రజాఖ్, జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐటా జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశంలో ఏకైక జాతీయ ఉపాధ్యాయ సంఘము 'ఐటా' అని, ఉపాధ్యాయుల హుక్కుల కోసం పోరాటమే కాకుండ వారి బాధ్యతలను కూడా ఐటా తెలియచేస్తుందని, భావి భారత పౌరులను తీర్చిదిద్ది ఉపాధ్యాయుల నడవడిక సమాజానిదకి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన 'ఐటా' సభ్యులు ఏకగ్రీవంగా నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా పటాన్ ముర్తుజా అలీఖాన్, జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్ మొహమ్మద్ రఫీ, జనరల్ సెక్రటరీ ఆసిఫ్ ఖాన్, జాయింట్ సెక్రటరీ షేక్ రఫీ, కోషాధికారిగా అబ్దుల్ గఫార్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## రైలు క్రింద పడి వ్యక్తి దుర్మరణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం రైలు క్రింద పడి సుమారు 40 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలిసింది. స్థానికుల సమాచారం ఎందుకున్న రైల్వే



పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. సదరు వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆడుదాం ఆంధ్రా క్రికెట్ జిల్లా విజేత నాగంబొట్లపాలెం జట్టు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రికెట్ విజేతగా మండలంలోని నాగంబొట్లపాలెం జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్ లో సంత నూతల పాడు జట్టుపై గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. నాగంబొట్లపాలెం క్రికెట్ జట్టు క్రీడాకారులను ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్రికెట్ క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటి కొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకట



రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యతను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం... ఆంధ్రా ఆటల పోటీలు ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడలపై ఉన్న మక్కువతో యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో 35 వేలు, జిల్లా స్థాయిలో 60 వేలు ప్రోత్సాహక నగదును నాగంబొట్లపాలెం జట్టు సాధించిందన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో ఇదే ఉత్సాహంతో ప్రతిభ కనబరిచి గెలుపు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండా యుగ కీర్తి,వైస్ ఎంపీపీలు యిడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కరిముల్ళ, నాగం బోట్ల పాలెం సొసైటి అద్యక్షులు యాడిక యల మందా రెడ్డి సర్పంచ్ చిమాట సుబ్బారావు, ఎంపీటీసీ గవదకట్ల వీరయ్య, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు, పంచాయతీ కార్యదర్శి పురం నరేంద్ర, క్రీడాకారులు వి.అశోక్ రెడ్డి, కె.రామాంజనేయులు, కె.చిరంజీవి, వి.సుధాకర్ రెడ్డి, ఎం.మణికంఠ రెడ్డి, కె.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: శనివారం రాత్రి సమయంలో మార్కాపురం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో గ్యారేజీ ఎదురుగా ఉన్న బోడపాడు వెళ్ళు రోడ్డులో అనుమా నాస్పద రీతిలో వ్యక్తి చనిపోయి ఉండగా సదరు వ్యక్తి మృతి పై మార్కాపురం పట్టణ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతి చెందిన వ్యక్తిని స్థానిక జిల్లా వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.



## దామచర్ల హయంలో ఒంగోలు అభివృద్ధి

### 32 డివిజన్‌లో 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ'




ఒంగోలు, మేజర్‌న్యూస్ : దామచర్ల జనార్ధన్ హాయంలో ఒంగోలు అభివృద్ధి చెందిందని, వైసీపి పాలనలో నగరంలో అభివృద్ధి కుంటుపడిందని దామచర్ల నాగసత్యలత పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలు నగరంలోని 32వ డివిజన్‌లో 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలుతో కలిసి స్థానిక సమస్యలు గురించి మాట్లాడారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన అసవరం అందరిపై ఉందన్నారు. అరాచక పాలనను అంతం చేసి టిడిపిని గెలిపించుకోని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 15వ డివిజన్‌లోని ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ 'స్పందన' తాత్కాలికంగా రద్దు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా పోలీసు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి ప్రజలు ఎవ్వరూ రావొద్దని సూచించారు.





# జనసేన సత్తాను చూపిద్దాం: షేక్ రియాజ్

వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభంజనాన్ని ఎవ్వరూ ఆపలేరు

ఎన్నికల వేళ జనసేనలోకి పెరిగిన వలసలు

బలరాం కాలనీలో వైసిపీ యువత, మహిళలు జనసేన తీర్ధం

ఒంగోలులో జనసైనికులు భారీ బైక్ ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో జనసేన సత్తా ఎంటో చూపిద్దాం, జనసేన ప్రభంజనాన్ని ప్రత్యర్ధులు తట్టుకోలేరని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. ఒంగోలులోని 3వ డివిజన్ బలరాం కాలనీలో డివిజన్ అధ్యక్షులు షేక్ ముంతాజ్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని ఆధ్వర్యంలో 'కలుద్దాం కలిసి నడుద్దాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. జనసైనికులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ముందుగా అద్దంకి బస్టాండ్ సుబ్బరామిరెడ్డి బొమ్మ దగ్గర నుండి బలరాం కాలనీ వద్దకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన సభలో షేక్ రియాజ్ మాట్లాడారు. భవిష్యత్ జనసేనాదే అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభంజాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. కలిసికట్టుగా పని చేస్తూ జనసేనాన్ని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం పలువురు యువత, మహిళలు వైస్సార్సీపీ నుండి జనసేన పార్టీలో షేక్ రియాజ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన వారిలో రామారావు, శివ గున్న, ప్రేమ్ కుమార్, రాజు, సుభాని, రహమతుల్లా, శాంతి కుమారి, యశోద, సాయి త్రివేణి, కొల్ల మాధవి, పార్వతి, లీల శివ ప్రియ, అన్నం శ్రీధర్, వెంకట కృష్ణ, సుమన్, సురేష్, దుర్గ ప్రసాద్, బాషా, ఖాదర్, హతిజ, జఫర్, గౌస్, అశ్రాఫ్ బాషా, షేక్ సిద్ధిక్, యేసు బాబు, బాషా, మున్నా,ఇలయాజ్, ఫయాజ్, ఆల్ఫాజ్, ప్రవీణ్, సల్మాన్, మౌలాలి, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు మహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్, పల్ల ప్రమీల, టీడీపీ నాయకులు షేక్ ముంతాజ్, అరిఫా, మరియు నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని గెలిపించుకుందాం



ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం

వైసిపీ పాలనలో నగరంలో అభివృద్ధి శూన్యం

- ఇస్లాంపేటలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన




ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకుందాం, ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ప్రజలకు సూచించారు.జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం ఒంగోలులోని 4వ డివిజన్ పరిధిలోని ఇస్లాంపేటలో నిర్వహించారు. జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు,డివిజన్ అధ్యక్షులు షైక్ అల్లా భక్షు, శైక అమ్ముల్లా, షైక్ అనిఫ్ ఖాన్, షైక్ ఖాజావాలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి విజయాన్ని ఆపలేరు

చట్టుమడుగు హరిజన పాలెంలో 25 కుటుంబాలు వైసిపి వీడి టిడిపిలో చేరిక

టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




పామూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీలో టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని కనిగిరి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని చట్టుమడుగు హరిజన పాలెంకు చెందిన 25 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఎంతమంది ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చిన టిడిపి విజయాన్ని ఆపలేరన్నారు. ఎన్నికలకు రెండు నెలల సమయం మాత్రమే ఉందని టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ప్రభాకర్,యిర్రి కోటిరెడ్డి, బద్దిపూడి శారమ్మ, బద్దిపూడి మార్కు, గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లూరి తిరుపతయ్య, కొంపల్లి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరి గోశాల నిర్వహణ తీరు అభినందనీయం

### విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని, ఆలయానికి అనుసంధానంగా ఉన్న శ్రీగిరి గోశాలను విశ్రాంత ఐఏఎస్ అధికారి, సిజిడిటిఐఐటి హైదరాబాద్ డైరెక్టర్, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చైర్మన్ చక్రపాణి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి సందర్శించారు. శ్రీగిరి గోశాల నిర్వహణతో పాటు గోవుల ఆరోగ్య సంరక్షణకు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి తీసుకుంటున్న చర్యలను చక్రపాణి అభినందించారు. అనంతరం చక్రపాణి శ్రీ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు చక్రపాణికి వేద ఆశీర్వచనంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ



పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డిని ఆదివారం పొదిలి సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన డి మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఆర్టీసి డ్రైవర్ సురేంద్రపై దాడి..

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఆర్టీసి డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని మోటర్ బైక్ వచ్చిన ఇరువురు గుర్తుతెలియని వ్యక్తులు ఆర్టీసి డ్రైవర్ సురేష్‌పై దాడి చేశారని ఆయన ఇచ్చిన పిర్యాదు మేరకు చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాలు శనివారం రాత్రి 7 గంటల సమయంలో చంద్రపాడు గ్రామం నుండి ఒంగోలు వెళ్తున్న ఏపి 27 యుబి 4444 నంబరు గల ఆర్టీసి బస్సు సైడ్ ఇవ్వలేదని, మోటర్‌బైక్ వచ్చిన ఇరువురు గుర్తుతెలియని వ్యక్తులు నాయుడుపాలెం రోడ్డు వద్ద ఆర్టీసి బస్సును అడ్డగించి, దానిలో ఉన్న డ్రైవర్ ఆవుల సురేంద్రని డోర్ తీసి కాళ్లు, చేతులతో కొట్టారని, దీంతో గాయాలైన సురేంద్ర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం అమ్మవారి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మొక్కులు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండల అయినా సింగరాయకొండ, కొండేపి, టంగుటూరు, పొన్నలూరు, కందుకూరు, మర్రిపూడి మండలం నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి నూతన వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి దర్శనానంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టినట్టు ఆలయ ఈవో ఆర్ శివశంకర్ తెలిపారు.

## భైరవకోనలో మాగుంట రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు కనిగిరి నియోజకవర్గం సి.యస్. పురం మండలం భైరవకోన శ్రీ కాల భైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిరంజీవి, బాలు, ఆలయ సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులను పరామర్శించిన బత్తిన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల క్రితం జరుగుమల్లి పంచాయతీ పరిధిలో పంగులూరి వారి పాలెం గ్రామం వైసిపి సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో కాళ్లకు ప్రమాదం సంబంధించింది దీంతో ఒంగోలు వైద్యశాలకు వెళ్లి చికిత్స పొంది



ఆదివారం స్వగ్రామకు తీసుకువచ్చారు ఈ విషయం తెలుసుకున్న మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ గ్రామ వైసిపి నాయకుడు పిన్నిక శ్రీనివాసులను పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది అంటూ అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా విశ్రాంతిగా ఉండాలని అధైర్యపడవద్దని కన్వీనర్ పరామర్శించారు. కన్వీనర్ వెంట స్థానిక సర్పంచ్ కే.పున్నారావు, జరుగుమల్లి ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కే ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పలువురిని పరామర్శించారు. ముందుగా నక్కబొక్కలపాడు గ్రామంలో దాసరి సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు. గుత్తా బైరెగయ్య మోకాలు శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధూళిపాళ్ల హనుమయ్య మోకాలి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. గొనుగుండ్ల వెంకటేశ్వర్లు అనారోగ్యం బారినపడడటంతో వారి నివాసానికి వెళ్లి





పరామర్శించారు. అడిగొప్పుల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించారు. చల్లగుండ్ల శ్రీనివాసరావు



తొంటి ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించారు. అనంతరం మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో అయినాల తిరుపతమ్మ నిర్యాణమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల తెలుగు యువత ధూళిపాళ్ల హనుమంతరావు, ధూళిపాళ్ల పున్నారావు,ధూళిపాళ్ల వీరాంజనేయులు, డి.వెంకట్రావు, ధూళిపాళ్ల హనుమంతరావు,ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు, నాగార్జున, చల్లగుండ్ల రత్తయ్య, గొనుగుంట్ల రవి, బి.సుబ్బారావు, జి.బ్రహ్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## మంత్రి కారుమూరుకి ఘన స్వాగతం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు కుమారుడు త్రిపురాంతకంలో వెలసిన బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారలను





ఆదివారం దర్శించ వచ్చిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సింగారెడ్డి పోలిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్‌వి సుశీల పిచ్చయ్య యాదవ్ మండల సచివాలయాల కన్వీనర్ రెడ్డి దేవస్థానం చైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శర్మలు మంత్రికి ఎదురేగి మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని కారుమూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి మండల పార్టీ నాయకులు పిచ్చయ్య యాదవ్ పోల్ రెడ్డి ఎల్లారెడ్డిలు పూలమాలలతో సెలవులతో ఘనంగా సన్మానించారు అనంతరం దేవస్థానంలో ప్రసిద్ధి చెందిన ఉభయ దేవాలయాల చిత్రపటాన్ని మంత్రి నాగేశ్వరరావుకు అందజేశారు. అనంతరం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో కూడా ఇదేవిధంగా స్వామివారికి అందరూ ఎదురేగి ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ స్వామి మంత్రి నాగేశ్వరరావుకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ శేష వస్త్రాలను ఈవో చెన్నకేశవరెడ్డి దేవస్థానం చైర్మన్ సుబ్బారావు అందజేశారు.

## కాకతీయ వృద్ధాశ్రమంలో నేత్ర వైద్య శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ఆధ్వర్యంలో డాక్టర్ కడియాల బాలు సుమన్ ఆధ్వర్యంలో జరిగిన నేత్ర వైద్య పరీక్ష శిబిరం కాకతీయ వృద్ధాశ్రమంలో జరిగింది. 55 మందికి పైగా వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మందులు కంటి అద్దాలు పొందటం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ సీనియర్ సభ్యులు బండారు లక్ష్మీ నారాయణ, అంజలి, శ్రీనివాస్, రోటరీ ప్రెసిడెంట్ చుండూరు కిషోర్, సెక్రటరీ గోపాలకృష్ణ కోగంటి, మురళీ కృష్ణ, సురేంద్ర బాబు పాల్గొనటం జరిగింది.

## మహిళలను ఆదుకోవడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం



మర్రిపూడి,మేజర్‌న్యూస్: మహిళలను ఆదుకోవడమే జగన్న ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పుర పాలక , పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వాకా వెంకటరెడ్డి అధ్యక్షతన నాల్గవ విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి వచ్చిన మంత్రి సురేష్‌కు మహిళలు ఘనస్వాగతం పలికారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం సిఎం జగన్ కష్టపడుతున్నారు.అతొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి మంత్రి సురేష్,ఎంపిపి వాకా పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుదారాణి వెంకట్రావ్,సర్పంచ్ కె భాస్కర్,మండల కన్వీనర్ దద్దాల మల్లికార్జునరావు,సీనియర్ నాయకులు బోదా రమణారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి,మాచేపల్లి నాగయ్య,బోగసముద్రం భాస్కర్‌రెడ్డి,పిఏసిఎస్ ఛైర్మన్లు మాకినేని వెంకట్రావ్, బోగా భాస్కర్,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## స్కేటింగ్ విజేతలకు బహుమతులు అందజేసిన ఇన్చార్జి హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని మార్కెట్ యార్డు నందు అద్దంకి రోలర్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్కేటింగ్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్టూరు, అద్దంకి, ఒంగోలు, మార్కాపురం, ప్రాంతాల నుంచి 80 మంది స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలిచిన క్రీడాకారులకు మెడల్స్ తో



పాటు సర్టిఫికెట్లను వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మిగిలిన వారికి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్, కౌన్సిలర్లు సుధీర్, కోటేశ్వరరావు, జబ్బర్, నాయకులు రవికుమార్, బాల వీరయ్య, సురేష్, తదితరులు ఉన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పిసిఎల్ బై మాగుంట క్రికెట్ విజేతలకు బహుమతులు అందచేసిన యర్రగొండ పాలెం మాజీ ఎయంసి చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, యంపిపి దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి విజయ భాస్కర్, మండల కన్వినర్



ఓబుల రెడ్డి పిడిసిసి డైరెక్టర్ బాలగురవయ్య, జడ్పి కో ఆప్షన్ సయ్యద్ సాబీర్ బాషా, సర్పంచ్ రామావత్ అరుణ బాయి, నర్రెడ్ల వెంకట రెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసులు తదితరులు

## టీడీపీ నాయకుని మనవరాలు ఓణీల వేడుకలో వేగేశన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీలోని ఎంవి రాజుపాలెం లో బైరాగి శ్రీనివాస్ రెడ్డి మనవరాలు ఓనీల కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేసేన నరేంద్ర వర్మ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి టిడిపి నాయకులు నక్కల వెంకట స్వామి, వసంత రెడ్డి,బాజీ, పి.చంద్రశేఖర్ రెడ్డి ,రావి సుందరారెడ్డి ,అట్ల శ్రీనివాసరెడ్డి ,మాడా శ్రీనివాసరావు, అట్ల రెడ్డిమ్మ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట నల్లమల్ల అటవీ ప్రాంతంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ టాటా ఏసీ వాహనం అదుపుతప్పి ఓ వంతెనను ఢీకొంది. ఈ ఘటనలో టాటా ఏసీ వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా అదే వాహనంలో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వారిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు.విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు అర్బన్ సీఐ వీర సోమయ్య హుటాహుటిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుప్రత్రికి వెళ్లి క్షతగాత్రులను పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జరిగిన రోడ్డు ప్రమాద ంపై దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీర సోమయ్య తెలిపారు.

## మురుగుపారుదలకు మోక్షం లేదా?



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రేడ్ వన్ పంచాయ తీలలో ఒకటిగా పేరొందిన మండల కేం ద్రమైన భట్టిప్రోలు నందలి పలు రోడ్లు మురుగు కాలవలుగా ఉపయో గపడు తున్నాయి.ప్రస్తుతం మనకు కనిపిస్తున్న బట్టు వారి రామమందిరం వీధి. ఈ వీధి నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది.ఈ రోడ్డు మార్గం గుండా భట్టిప్రోలు అద్దేపల్లి గ్రామాలకు చెందిన వారు ఈ రోడ్డు మార్గంలో రైలు స్టేషన్ కు వెళుతూ ఉంటారు.ఈ మార్గంలోనే బట్టు వారి కళ్యాణ మండపం,విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కూడా ఉన్నాయి.ఈ రోడ్డు మురుగునీరుతో అసభ్యంగా ఉన్నప్పటికీ పంచాయతీ వారు పట్టించు కోకపోవడం ఆశ్చర్యంగా ఉంది. మం డల కేంద్రమై మేజర్ పం చాయతీగా వెలుగొందుతున్న భట్టిప్రో లు 16 వార్డులు ఉన్నాయి.ఈ గ్రామపం చా యతీలో గతంలో పారిశుధ్య పను లు చేసే సిబ్బందిపై సిబ్బందిపై సానిటరీ ఇన్స్పెక్టర్ ఉండేవారు. అతను ప్రమోషన్‌పై శ్రీకాకుళం జిల్లా ట్రాన్స్ఫర్ కావటంతో ప్రభుత్వం ఆ పోస్ట్ ని ఇంకా భర్తీ చేయకపోవడం జరిగింది.గృహాలలో వాడుకునే నీరు మురుగునీరుగా రోడ్డుపై ప్రవహిస్తుంటే ప్రయాణికులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పలు ఇక్క ట్లు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు,పాలకవర్గ సభ్యులు ఈ రోడ్డు మార్గంలో ఉన్న డ్రైనేజీని ఆధునికరించి రోడ్డుపై ప్రయాణించే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల్లో గెలవాలంటే యుద్ధానికి సిద్ధంగా ఉండాలి: ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని అమరావతి గ్రౌండ్లో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఇంటికి పంపించే రోజులు వచ్చాయని అరాచక పాలన తరిమి వేయటానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మండలంలో ప్రతి ఒక్క నాయకుడు ఒక యుద్ధనౌకల తయారయ్యి ప్రతి ఇంటికి జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను తెలియజేయాలని అలాగే మన కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే ఆ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమ ంత్రిని చేసే వరకు నిద్రపోకూడదని తెలియజేశారు. ఎన్నికల సమయం దగ్గరపడిన సందర్భంలో ముందుకు డబ్బులకు ప్రలోభాలు చేసి ఓటర్లను ఇబ్బందులు గురి చేస్తారు. మన పార్టీ మన భవిష్యత్తు 2024 ఎన్నికల కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు అనంతరం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో పనిచేసిన కార్యకర్తలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్యామల చిన్న వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ముప్వ రంగ సాయి యాదవ్, దోసపాటి బ్రహ్మం గౌడ్, కందుల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, బలసాని కోటయ్య, మాసెపోవు ఎర్రయ్య కూరాకు నారాయణ యాదవ్ పెంచికల రామకృష్ణ ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి, సర్పంచి కూడలి దశరథ, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, ఆకుపాటి శ్రీను, ఎలనాటి ప్రభుదాస్, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, శ్రీరాముల రెడ్డి, ఎస్కే జిలాని, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, కనకరాజు, గట్ల కృష్ణారెడ్డి, శ్యామల పుల్లారెడ్డి, మల్లెల తిరుపతయ్య, దిరిశనం హనుమారెడ్డి, గోరా వెంకట రంగయ్య, కూడలి రోశయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఉద్యోగవిరమణ అభినందన సన్మానసభ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంటుగా పని చేస్తున్న హస్తి వీరాంజనేయులు ఉద్యోగ విరమణ అభినందన సన్మానసభ ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రాష్ట్ర పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ రవీంద్రనాథ్, పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి విధులపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచి విద్యాభివృద్ధికి కృషి చేసినపుడు సమాజంలో మంచి గుర్తింపు వచ్చి ప్రజల ఆదరాభిమానాలు పొందగలుగుతారని అందుకు ఆదర్శంగా హస్తివీరాంజనేయులు అని అన్నారు. అదేవిధంగా హస్తివీరాంజనేయులు పనిచేసిన ప్రతిచోటా సహచర ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులతో కలిసిమెలసి విద్యాభివృద్ధికి కృషి చేసి అందరి మన్ననలు పొందినవారని అంతేకాకుండా పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులకు సమాజానికి ఉపయోగ పడేవిధంగా స్వంతఖర్చులతో కార్యక్రమాలు చేపట్టి అందరి అభిమానాన్ని పొందిన హస్తివీరాంజనేయులు జీవితం ప్రశాంతంగా ఉండాలని తెలిపి ఉద్యోగ విరమణ అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబసభ్యు లు,ఉపాధ్యాయులు, అభిమానులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీత హస్తివీరాంజనేయులు, పాఠ్యపుస్తకాల డైరెక్టర్ రవీంద్రనాథ్, యంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, సర్పంచ్ ముప్పాళ్ల సరోజనమ్మ వసంతరాజు, హెచ్‌యం కుమారి, పాఠశాల సిబ్బంది, యుటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, అభిమానులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే వాళ్లపై జరిమానంతోపాటు కేసులు నమోదు చేస్తామని జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు వాహన చోదకులకు హెచ్చరించారు. ఆదివారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు మార్గంలో వెళుతున్న ప్రతి వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వాహన చోదకు లైసెన్సు ఉందా హెల్మెట్ ఉందా లైసెన్సు లేకుండా తిరుగుతున్న ప్రతి వాహన చోదకులకు జరిమానా తో పాటు కౌన్సిలింగ్ కూడా నిర్వహించినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే త్వరలో ఆటో డ్రైవర్లతో కౌన్సిలింగ్ కార్యక్రమం చేపడతానని ఆయనకి సందర్భంగా తెలిపారు. ప్రధానంగా గత రెండు రోజుల క్రితం చిలుకూరుపాడు ఎస్సీ కాలనీ సమీపంలో కట్టెల ట్రాక్టర్ మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టి ప్రమాదంలో ఇద్దరు మృతి చెంది మరొకరి గాయాలను సంఘటన పాఠకులకు తెలిసిందేనని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన పరిమితి మించి ఆటోలు ప్రయాణికులు ఎక్కించుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై సందర్భంగా తెలిపారు.

## ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా గుర్తించాలి




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాని వెనుకబడిన జిల్లాగా గుర్తించి, జిల్లా అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని రాష్ట్ర బడ్జెట్లో ప్రకటించాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టపు ప్రకాశం అధ్యక్షతన జరిగిన కొత్తపట్నం మండల సిపిఐ ఎం సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లా ఏర్పడి 54 ఏళ్లు అయినా అభివృద్ధిలో వెనుకబడిపోయింది అన్నారు. విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశం జిల్లాను వెనుక బండి జిల్లాలో జాబితాలో చేర్చి కుందేలు కండ తరహా ప్యాకేజీ ప్రకటించకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. తర్వాత వచ్చిన బిజెపి ప్రభుత్వం కానీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు కానీ ప్రకాశం జిల్లా అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్యం, మౌలిక రంగాల్లో అనేక సూచికల్లో ప్రకాశం జిల్లా తీవ్రంగా వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు పూర్తి అయినందున సాగునీరు, తాగునీరు లేక జిల్లా ప్రజలు అల్లాడిపోతున్నారని చెప్పారు. బడ్జెట్ రూపకల్పన జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, స్థానిక మంత్రి జిల్లా శాసనసభ్యులు, ముఖ్యమంత్రినీ కలిసి ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు నిధులు రాబట్టాలని సూచించారు. కొత్తపట్నం మండలం సిపిఎం కార్యదర్శి ఎస్ స్వామి రెడ్డి మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొత్తపట్నంలో జరిగిన రోడ్ల విస్తరణ లో షాపులు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇవ్వాలని, ప్రత్యామ్నాయం చూపాలని, ఉపాధిని కాపాడాలని అన్నారు. ఎస్.స్వామి రెడ్డి, సిపిఎం కొత్తపట్నం మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## 6న ప్రజాసంఘాలు ధర్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడానికి అవసరమైన నిధులను ఈ బడ్జెట్‌లోనే కేటాయించాలని కోరుతూ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 6వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుమ్మా బాలనాగయ్య, దగ్గుపాటి సోమయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రభుత్వ నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేని కారణంగా 2012వ సంవత్సరానికి పూర్తి కావలసిన ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదని, ప్రాజెక్టుకు అవసరమైన నిధులను బడ్జెట్లో కేటాయించకపోవడం, ప్రాజెక్టుపై శ్రద్ధ లేకపోవడం వల్ల పనులు నత్తనడకన నడుస్తున్నాయని, వెంటనే ప్రాజెక్టును పూర్తి చేయాలంటే కనీసం 1500 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ లోనే కేటాయించవలసి ఉందని వారు అన్నారు. ఈ ధర్నాలో వెలుగొండ ప్రాజెక్టు లోని నిర్వాహిత గ్రామాల ప్రజలు, మార్కాపురం ప్రాంతంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అన్ని తరగతుల ప్రజలు హాజరై ఈ ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు.

## బీసీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాలచే బీసీ ఆత్మీయ సమావేశం త్రిపురాంతకం ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో నిర్వహించనునట్లు త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మేకల వల్లరాజు యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హాజరవుతారని రాష్ట్రంలో అధికార వైకాపా పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టి జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి బీసీలంతా ఐక్యత భావంతో నడిచి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎరిక్షన్ బాబును అత్యధిక మెజార్టీ ఓట్లతోగెలిపిం చాలని కోరుతూ త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచులను మాజీ సర్పంచులను ఎంపీటీసీలను నాయకులను కార్యకర్తలను అభిమానులను సమావేశానికి హాజరుకావా లని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరుతూకార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.